ANDHRA JYOTI, VIJAYAWADA Regd No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

సంపుటి 16
సంచిక 196

విజయవాడ, జనవరి 18 1976 ఆదివారం

8 పేజీలు
30 పైసలు

ఫోను: ఆఫీసు 73488, ఇల్లు 75533
లక్ష్మీ మోటారు స్టోర్సు
ప్రకాశంరోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2
ఫెర్గూసన్, ఇంటర్ నేషనల్, ఎస్ కార్టు, జెటార్, అంబాసిడర్ సామానులు సరసమైన ధరలకు అమ్మబడును.

ఇంటర్మీడియెట్
మార్చి – ప్రత్యేక తరగతులు
19-1-1976 నుండి ప్రారంభము
హాస్టలు వసతి ! లేబరేటరీ !!
శ్రీ వాణీ నికేతన్
సూర్యారావుపేట, విజయవాడ-2. ఫోన్:7873

అంగోలాలో దక్షిణాఫ్రికా జోక్యంపై ఇండియా, టాంజానియా ఖండన

శాంతి పునరుద్ధరణకు తక్షణ చర్యలకై శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమద్, నైరేరే విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 17— అంగోలాలో దక్షిణాఫ్రికా జోక్యాన్ని ఖండిస్తూ, కలో నమైన ఆదేశంలో శాంతి పునరుద్ధరణకై తక్షణమే చర్యలు చేపట్టాలని ఇండియా, టాంజానియా నేటి రాత్రి విజ్ఞప్తి చేశాయి.

హిందుమహాసముద్ర తీరదేశాల విదేశ వ్యవహారాలను ఉమ్మడిగా పరిణమించిన వి దేశీ నిధిక వ్యాపారాలను ప్రాంతంలోని శాంతిని దెబ్బతీసేందుకై రాస్తున్న ఆలీన దేశాల సమాఖ్య వహితోసహా అంతర్జాతీయనివేదిక బట్టిపోటైన రెండు దేశాలు పరస్పరంగా స్పందించినట్లైంది.

టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరే గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ "అంగోలాకు స్వాధీన ప్రాంతంనుంచి అగ్రరాజ్యాల సైనికస్థావరాల తొలగింపు, ఎలసత్వంపట్ల వ్యతిరేకత, దక్షిణాఫ్రికా జాతి దురహంకార తత్వం విషయంలోను భారతదేశం, టాంజానియా అభిప్రాయాలు ఒకటే" అని అన్నారు.

తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలనే దృఢాభిప్రాయం. దానికి తగిన సమరత విషయమే ఆఫ్రికాఖండ భారత దేశానికి సంపూర్ణ విశ్వాసమున్నదని" రాష్ట్రపతి అన్నారు

జింబాబ్వేలో అధిక సంఖ్యాకవర్గ పాలన నెలకొనడం పురోగతిలేకపోవడం నమిబియాపై దక్షిణాఫ్రికా ఆక్రమణ కొనసాగడం, దక్షిణాఫ్రికాను "ఆఫ్రికన్ హోమ్‌లాండ్స్" క్రింద ఖండాలుగా విభజించే జాతి దురహంకార ఎబుత్వ దుర్మార్గపు చర్యలు—అన్నీ కూడా, దక్షిణాఫ్రికాలో అల్పసంఖ్యాక వర్గవాలనను కొనసాగించి, ఆర్థిక, రాజకీయ దోపిడిని కొనసాగించాలనే పథకంలో భాగాలుగా కనిపిస్తున్నాయని శ్రీ అహమ్మద్ అన్నారు. సంపూర్ణ విమోచనకోసం గౌరవప్రదమైన జీవనంకోసం ఆఫ్రికా సాగిస్తున్న పోరాటాన్ని టాంజానియాపలె భారతదేశం కూడా ఎల్లప్పుడూ బలపరుస్తుందని ఆయన అన్నారు.

డాక్టర్ నైరేరే ఇలా అన్నారు :

"ఇండియా, టాంజానియా మధ్య సంబంధం సత్య దేశాల మధ్యగల సంబంధంకన్నా కన్నమిన్నయైనది.

మానవజాతియంతటికి న్యాయంకోసం చిన్న దేశాల స్వాతంత్ర్యాన్ని హక్కుల త్యాగపూర్వక నేటినుంచి ఆ దేశంలో చెలరేగిన కల్లోలాలు సంభవిస్తున్నా రక్త పాతంపట్ల భారతదేశం తీవ్రంగా ఆందోళన చెందుతున్నది" అని రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ నేటి రాత్రి ప్రకటించాడు.

"దక్షిణాఫ్రికా జోక్యాన్ని మేము ఖండిస్తున్నాము. స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాలనే సంకల్పం. కాని అందుకు తగిన సమర్థతకాని ఆఫ్రికా దేశాలకు లేవనే వాయిదాలను మేము నిరాకరిస్తున్నాము" అని రాష్ట్రపతి అన్నారు

దాక్టర్ నైరేరే సమాధానమిస్తూ "ఆలీన విధానం దౌత్యక దృక్పథాల విషయంలోను, హిందూమహాసముద్ర ప్రాంతంనుంచి అగ్రరాజ్యాల సైనికస్థావరాల తొలగింపు, ఎలసత్వంపట్ల వ్యతిరేకత, దక్షిణాఫ్రికా జాతి దురహంకార తత్వం విషయంలోను భారతదేశం, టాంజానియా అభిప్రాయాలు ఒకటే" అని అన్నారు.



"జాగృతమైన ఆఫ్రికాకు అంతరాత్మ నైరేరే"

నెహ్రూ అవార్డు ప్రదానంచేస్తూ రాష్ట్రపతి శ్రీ ఫకరుద్దీన్ ఆలీ అహమద్ అభివర్ణన

న్యూఢిల్లీ, జనవరి 17— ప్రెసిడెంట్ జూలియస్ నైరేరే "జాగృతమైన ఆఫ్రికాకు అంతరాత్మ" వంటి వారని ఆయన జీవితం, చేసిన కృషి సర్వత్రా స్వేచ్ఛ ప్రియులను ఉత్తేజపరచగలదని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమద్ నేడిక్కడ అభివర్ణించారు

1973 సంవత్సరపు "అంతర్జాతీయ అవగాహనకై చేసిన కృషికి జవహర్ లాల్ నెహ్రూ అవార్డును ఆయనకు ప్రదానం చేస్తూ నేటి సాయంత్రం విజ్ఞాన భవన్‌లో జరిగిన సత్కార సభలో రాష్ట్రపతి పై విధంగా అన్నారు

ప్రజాసంస్థ ఎత్తాని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పదివారు. ఆవాడు నిర్ణయిక సంఘం అధ్యక్షుడైన ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి పదిలాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ కూడా ఈ సభలో పాల్గొన్నారు.

విదేశ మారకద్రవ్యంలో లక్ష రూపాయల నగదును కూడా ఈ అవార్డుతో ఆయన తెలిపారు. ఈ సభకు అనుబంధ ప్రత్యేక కృషి జరుగుతుందని ఆయన అన్నారు.

1977 నాటికి అన్ని రాష్ట్ర రాజధానుల మధ్య సరాసరి ట్రంక్ టెలిఫోన్ సంబంధాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని శ్రీ కర్మ చెప్పడించారు.

ఈ ఏడాది అంటే నాటికి జిల్లాకు జిల్లాకు మధ్య, జిల్లా ప్రధాన కేంద్రాల మధ్య రాజధానికి "నోడిలి టెలిఫోన్" సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని శ్రీ కర్మ తెలిపారు.

హైదరాబాద్-ఢిల్లీమధ్య సరాసరి ట్రంక్ డయలింగ్

న్యూఢిల్లీ, జనవరి 17— ఈ ఏడాది నుంచే హైదరాబాద్, బెంగుళూరు, తిరువేంద్రం, కలకత్తా, భువనేశ్వర్ నగరాలకు ఢిల్లీకి మధ్య సరాసరి ట్రంక్ టెలిఫోన్ డయలింగ్ సదుపాయం ఏర్పాటుకానున్నాయి.

కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ ఎస్. డి. కర్మ నేడిక్కడ ఈ విషయం ప్రకటించారు. ఢిల్లీ-భోపాల్ సరాసరి ట్రంక్ డయలింగ్ సదుపాయానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

అన్ని రాష్ట్ర రాజధానులతోను ఢిల్లీకి సరాసరి ట్రంక్ టెలిఫోన్ సంబంధాలు నెలకొల్పాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ పథకం అమలుకు ప్రత్యేక కృషి జరుగుతుందని ఆయన అన్నారు.

ప్రతిభావంతులైన 150 మంది విద్యార్థులకు స్కాలర్ షిప్స్

మూడు యూనివర్శిటీలకు చెందినవారికి ఇవ్వడానికి తిరుపతి దేవస్థానం నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, జనవరి 17— ఆంధ్రప్రదేశ్‌లోని మూడు యూనివర్శిటీలకు శ్రీ వెంకటేశ్వర, ఆంధ్ర, ఉస్మానియా — చెందిన [illegible] విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ [illegible] దేవస్థానం [illegible] జరిగిన సమావేశంలో నిర్ణయించింది.

దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ రాజగోపాలరాజు నేడు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్ నుంచి పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ క్లాసులలో ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్స్‌లను ఇవ్వడానికి నిర్ణయించినట్లు చెప్పడించారు.

ఇందుకోసం మొదటి సంవత్సరానికి 125 వేలు, రెండవ సంవత్సరానికి 245 వేలు, ఆ తర్వాత 330 వేలు మంజూరు చేసినట్లు కూడా ఆయన పేర్కొన్నారు.

ప్రాథమిక పాఠశాల భవనానికి 650 వేలు

తిరుమలలో పెద్ద మందికి పైగా పిల్లలు చదువుతున్న ఒక ప్రాథమిక పాఠశాల కలదని, ఆ పాఠశాలకు సరియైన భవనాలు లేవని, అదునిక పద్ధతులతో, రాష్ట్రంలోనే ఆదర్శ ప్రాయంగా వుండే విధంగా భవన నిర్మాణానికి 650 వేల రూపాయలు మంజూరు చేశామని కూడా శ్రీ రాజగోపాల రాజు చెప్పడించారు.

దేవాలయాల బాగుసేత

రాష్ట్రంలో 30 దేవాలయాల బాగుసేతకు ఒక్కొక్క దేవాలయానికి 15 వేల రూపాయల చొప్పున 450 వేల రూపాయలు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు.

రైల్వే నుంచి కపిల తీర్థానికి రోడ్డు

తిరుమార్గం నుంచి కపిల తీర్థానికి రోడ్డు నిర్మాణానికి దేవస్థానం బోర్డు 14 లక్షల రూపాయలు మంజూరు చేసింది. యాత్రికుల సౌకర్యార్థం ఈ రోడ్డు నిర్మిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

శ్రీ కిష్టా సుబ్బారావు రచించిన తిరుపతి ఎదిపేల ప్రజల ముందిరుకు బోర్డు 39 వేలరూపాయలు మంజూరుచేసింది

వేద మొత్తంతో శ్రీ వెంకటేశ్వర స్వామికి కొత్తే కిరీటం చేయించాలని నిర్ణయించింది.

రైతుకు గిట్టుబాటు ధర లభించని కారణంగా రాబీ వరి సాగు తగ్గుదల

రాష్ట్ర వ్యవసాయ విషయాల సలహా సంఘం సమావేశంలో సభ్యుల ఫిర్యాదు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 17— ఉత్పత్తి దారులకి గిట్టుబాటు ధర కానందున రబీ వరిసంట వేసిన భూమి కొంత తగ్గినట్లు వ్యవసాయ విషయాల సలహా సంఘ సభ్యులు కొందరు తెలియజేశారు.

ఈ సలహాసంఘ సమావేశం నేడిక్కడ జరిగింది

సమావేశానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జె చొక్కారావు తరువాత విలేకరులతో మాట్లాడుతూ, ఉత్పత్తిదారులకి నిర్ణయించిన ధర గిట్టుబాటుకానందున రబీ ఎంట సాగు తగ్గినట్లు కొంతమంది సభ్యులు ఫిర్యాదు చేశారని తెలియజేశారు

ప్రభుత్వానికి అందిన వివేదికలను బట్టికూడా, కృష్ణా జిల్లాలోని రబీసంట సాగు 40 వేల ఎకరాలు తగ్గినట్లు తెలుస్తున్నదని మంత్రి చెప్పారు గుంటూరు జిల్లాలో కూడా రబీసంట సాగు తగ్గినట్లు సమాచారం అందినదని ఆయన తెలియజేశారు

సస్యరక్షణ మందులు, ఎరువుల వంటి పెట్టుబడుల ధరలలో మార్పు లేకుండా వుండగా, ధాన్యం ధరపడిపోయిందని సభ్యులు ఆ సమావేశంలో ఫిర్యాదుచేశారు లెవీ ధాన్యంవసూళ్ళలో వ్యవసాయదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు కూడా వారు తెలియజేశారు.

రబీ ఎంట సాగుకు ముందు తీసుకోవలసిన చర్యల గురించి సమావేశంలో చర్చించారు.

గత మూడు రోజులలోను నిర్ణయించిన ధరకంటె ధాన్యం ధర క్వింటాల్‌కు మూడు, నాలుగు రూపాయలు పెరిగినట్లు ప్రభుత్వానికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నదని మంత్రి చెప్పారు. మొక్కజొన్న, తొన్న ధరలు కంటోలు ధర వద్ద నిలకడగా వున్నాయని కూడా ఆయన చెప్పారు.

ఈ సంవత్సరం వదకొండు నుంచి 12 లక్షల హెక్టార్ల భూమిలో రబీ పంట వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించిన విషయం పాఠకులకువిదితమే. అందువల్ల ఈ తగ్గుదల చెప్పుకో దగినంతదిగా పరిగణించడంలేదు.

క్రషింగ్ సీజన్ ప్రారంభమైనతర్వాత ఉత్పన్నమైన ఇబ్బందులు పరిష్కరించడమే కాకుండా ఇచ్చినందున పరిశుభ్రాబాద్ జిల్లాలోని రెండు సహకార మిల్లులకు లెవీ చెరకు ఇవ్వడంలో వివక్షమైన చెరకు రైతులను బాధించవలదని వ్యవసాయ మంత్రి శ్రీ జె చొక్కారావు, రాష్ట్ర కేన్ కమిషనర్‌కు సలహా ఇచ్చారు

విశాఖపట్నం ఫ్యాక్టరీ ప్రాంతంలో చెరకు రైతులు హెక్టారుకు 34 టన్నులు, పశ్చిమగోదావరి జిల్లా ప్రాంతంలో రైతులు హెక్టారుకు 15 టన్నులు లెవీ చెరకు చెల్లించాలని కేన్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారని మంత్రి చెప్పారు

అయితే, చెరకు రైతుల విజ్ఞప్తి పై, ఎకరం, అంతకు తక్కువ భూములున్న రైతులను కేన్ కమిషనర్ లెవీ నుంచి మినహాయించారు.

రాష్ట్రంలో మరి 375 డిప్యూటీ సివిల్ సర్జన్ పోస్టుల ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 17— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరి 375 డిప్యూటీ సివిల్ సర్జన్ పోస్టులు మంజూరు చేసినట్లు నేడిక్కడి అధికార పూర్వకంగా తెలిసింది. ప్రభుత్వం తొలుత వందడిప్యూటీ సివిల్ సర్జన్ పోస్టులు ఏర్పాటు చేసింది.

రాష్ట్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సమన్యయ కమిటీ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రమోషన్ లేకుండా రిటైరయిన సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు ప్రమోషన్ అవకాశాలు పెరగేందుకు ఈ తర్వ దోహదం చేస్తుందని పేర్కొంది

అసిస్టెంట్ సర్జన్ వేతన వ్యవస్థను సమీక్షించాలని అసోసియేషన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది

చైనా ప్రధానిచౌ ఎన్-లై మృతిపట్ల సంతాపసూచకంగా ఢిల్లీలోని చైనారాయబార కార్యాలయంలోని "సానుభూతి గ్రంథం"లో సంతకం చేస్తున్న ప్రధాని ఇందిరాగాంధి

ఆదివారం అనుబంధం

* తెలుగు సంస్కృతిని చాటిచెప్పే చిత్రకళా రచనలు (సచిత్రవ్యాసం)
* మధురగాయకుడు సైగల్ (వ్యాసం)
* వ్యక్తివికాసంపై పరిసరాల ప్రభావం (వ్యాసం)
* డిటెక్టివ్ సాహిత్యరంగానికి మకుటం లేని రాణి అగాథా క్రిస్టీ (వ్యాసం)
* అంతర్జాతీయ మహిళాసంవత్సరంలో విజయవాడ వనితల పాత్ర (వనితా జ్యోతి)
* పిల్లి తీర్చిన పిట్ట తగవు (బాలజ్యోతి కథ)
* మూడు భాషల దర్శకుల ముచ్చట్లు (సినిమా)

భూసార పరీక్షలలో సైన్సు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ

—పథకంపై శ్రీ జగ్‌జీవన్‌రామ్ ప్రకటన

కోయంబత్తూరు, జనవరి 17— రైతులు భూసార పరిశోధన గారాల మధ్య సమన్వయం జనకరమ్ సందాన కర్తలుగా వ్యవహరించడానికి వెంటనే సెకండరీ హైస్కూల్స్, అనే క్రొత్త తరహా ఉద్యోగ వ్యవస్థను ఏర్పాటు చేయడం అవసరమని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్ రామ్ అన్నారు.

తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంతకుర్థస్నాకోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు

భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి ఇందుకోసం ఒక పథకాన్ని ఇది వరకే రూపొందించింది. విజయవంతం కావడానికి భూసార పరిశోధనాగారాలు వ్యవసాయ విశ్వవిద్యాలయాల సహకారం కోరినట్లుకూడా ఆయన తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాలలో ఇప్పటిదాకా చదివే విద్యార్థి విద్యార్థినులకు మామూలు పాఠాలతోపాటు భూసార పరీక్షలలో శిక్షణ ఇవ్వడం, శిక్షణ ముగిసిన తదుపరి ప్రతి విద్యార్థికి భూసార పరీక్షలకు ఉపకరించే పరికరాలను ఇవ్వడం జరుగుతుంది. అనంతరం వారు భూసార పరీక్ష కేంద్రాలకు ఏజెంట్‌గా వ్యవహరిస్తారని శ్రీ జగ్‌జీవన్ రామ్ అన్నారు.

విద్యార్థులను ప్రాథమిక భూసార పరీక్ష కార్యకర్తలుగా చేయడమే ఈ పథకం లక్ష్యమని ఆయన వివరించారు.

గ్రామ సేవకుల బాధ్యతలు నిర్వర్తించడానికిగాను విద్యాసంస్థలు, పరిశోధన సంస్థలనుంచి సహకారం లభించలేదని అందుచేత వాళ్ళిల్లా జరగవలసిన సమాచార వికాస కార్యక్రమాలు ఆశించిన మేరకు జరగకపోయినవని కూడా ఆయన పేర్కొన్నారు.

అంగోలా అంతర్యుద్ధంలో 9500మంది క్యూబా సైనికులు

వాషింగ్టన్, జనవరి17 — అంగోలా అంతర్యుద్ధంలో 9,500మంది క్యూబా సైనికులు పాల్గొంటున్నారని. మరొక వెయ్యి మంది అంగోలానౌకలలో వెడుతున్నారని అమెరికా అధికారులు విన్న తెలియజేశారు.

అంగోలాలోని ఉత్తర ప్రాంతంపై పూర్తి అదుపు సాధించడంగా దేశీణ ప్రాంతంపై దాడికి ఈ క్యూబా సైనికుల సమీకరణ జరుగుతున్నట్టుభావిస్తున్నారు.

ఉత్తర ప్రాంతంలో ఎఫ్ ఎల్. ఎన్ ఎ. తీవ్ర ఓటమి పొందుతున్నట్టు, దాదాపు ఎత్తివేయబడ్డ స్థితిలో వున్నట్టు ఇక్కడకు అందుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది.

సైనికులను చేరవేయడానికి క్యూబన్ విమానాల జాబితా పెద్దది. అత్యంత వేగంగా పోయే సోవియెట్ విమానాలను ఉపయోగిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది. సోవియెట్ విమానాలు ఎక్కడా ఆగకుండా సైనికులను సరాసరి పశ్చిమ ఆఫ్రికా దేశమైన గినియాకు చేరవేస్తున్నట్లు తెలుస్తున్నది

జైరే హెచ్చరిక

జోహెన్స్‌బర్గ్, జనవరి 17— అంగోలాలో రెండురంగాలలో యుద్ధం ప్రారంభమైతే ఎం.పి ఎల్.ఎ.పై యుద్ధం ప్రకటిస్తామని జైరే నిన్న తెలియచేసింది.

జైరే ప్రారంభంనుంచి ఎఫ్. ఎన్. ఎల్ ఎ.ను సమర్థిస్తున్నది.

వైట్ హౌస్ ప్రతినిధి ప్రకటన

షిగ్టన్, జనవరి 17— విదేశీ జోక్యం లేకుండా అంగోలాలో వివాదానికి పరిష్కారం కనుగొనవచ్చునని వైట్ హౌస్ ప్రతినిధి ఒకరు నిన్న చెప్పారు

అంగోలాలో జరిగిన్న పరిణామాలపై ప్రెసిడెంట్ ఫోర్డు ఎమనుకొంటున్నారని అడిగిన దానికి సమాధానాలు డిప్యూటీ మంత్రి కార్లిస్ నివరించలేదు

మైసూరు, జనవరి17—మైసూరు పత్రికా సంపాదకులు శ్రీ టి నారాయణ విన్న ఉదయం ఇక్కడ మరణించారు ఆయన వయస్సు 77.

"జాగృతమైన ఆఫ్రికాకు అంతరాత్మ నైరేరే"

నెహ్రూ అవార్డు ప్రదానంచేస్తూ రాష్ట్రపతి శ్రీ ఫకరుద్దీన్ ఆలీ అహమద్ అభివర్ణన

న్యూఢిల్లీ, జనవరి 17— ప్రెసిడెంట్ జూలియస్ నైరేరే "జాగృతమైన ఆఫ్రికాకు అంతరాత్మ" వంటి వారని ఆయన జీవితం, చేసిన కృషి సర్వత్రా స్వేచ్ఛ ప్రియులను ఉత్తేజపరచగలదని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమద్ నేడిక్కడ అభివర్ణించారు

1973 సంవత్సరపు "అంతర్జాతీయ అవగాహనకై చేసిన కృషికి జవహర్ లాల్ నెహ్రూ అవార్డును ఆయనకు ప్రదానం చేస్తూ నేటి సాయంత్రం విజ్ఞాన భవన్‌లో జరిగిన సత్కార సభలో రాష్ట్రపతి పై విధంగా అన్నారు

ప్రజాసంస్థ ఎత్తాని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి పదివారు. ఆవాడు నిర్ణయిక సంఘం అధ్యక్షుడైన ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జట్టి పదిలాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ కూడా ఈ సభలో పాల్గొన్నారు.

విదేశ మారకద్రవ్యంలో లక్ష రూపాయల నగదును కూడా ఈ అవార్డుతో ఆయన తెలిపారు. ఈ పథకం అమలుకు ప్రత్యేక కృషి జరుగుతుందని ఆయన అన్నారు.

1977 నాటికి అన్ని రాష్ట్ర రాజధానుల మధ్య సరాసరి ట్రంక్ టెలిఫోన్ సంబంధాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని శ్రీ కర్మ చెప్పడించారు.

ఈ ఏడాది అంటే నాటికి జిల్లాకు జిల్లాకు మధ్య, జిల్లా ప్రధాన కేంద్రాల మధ్య రాజధానికి "నోడిలి టెలిఫోన్" సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని శ్రీ కర్మ తెలిపారు.

పథకాలు చురుకుగా అమలు

లెజిస్లేచర్ కమిటీలకు లోకసభ స్పీకర్ సూచన

న్యూఢిల్లీ, జనవరి17 — షెడ్యూల్ కులాలు, తెగల సంక్షేమానికి తలపెట్టిన పథకాలను వేగంగా అమలు పరుచకపోతే వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి చేసే కృషిపట్ల చరిత్రలో ఏ ఉండదని లోకసభ స్పీకరు శ్రీ బలిరామ్ భగత్ అన్నారు.

షెడ్యూల్డ్ కులాలు తెగల సంక్షేమ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ సమావేశాన్ని ప్రారంభిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో పథకాలను అమలుపరిచే యంత్రాంగాలను ఏర్పాటు చేయాలని, ఇప్పటికే చాలచోట్ల వున్న నిధులను వివక్షతతో ఉపయోగించడానికి యంత్రాంగం పునర్వ్యవస్థీకరణ అవసరమని అన్నారు.

ఇప్పటికి 12 రాష్ట్రాలలో అసెంబ్లీల సంక్షేమ వ్యవహారాల పరిశీలనకు కమిటీలను నియమించినవని. దుగిరిసి రిపోర్టు 110 కిలోమీటర్ల దూరంలో కొండి వాడి దూరంలో వందనించింది. ఈ పూకంపంతాకిడి ఢిల్లీలోకూడాకన్పించింది

వచ్చే ఆగస్టులో అలీన దేశాల శిఖరాగ్ర సభ

బెల్‌గ్రేడ్, జనవరి 17— అలీనదేశాల అయిదవ శిఖరాగ్రసభ వచ్చేఆగస్టు 16 వ తేదీన కొలంబోలో ప్రారంభం కానుందని నిన్న ఇక్కడ వెల్లడైంది.

ఆగస్టు 9 నుంచి 16వ తేదీ వరకు జరుగుతాయని. విదేశాంగ మంత్రులు పన్నాహక సంఘం సమావేశం కొలంబోలో జరుగుతుందని ఇక్కడ. న్యూయార్కులోని అధికారవర్గాలు పేర్కొన్నాయి.

ఢిల్లీ సమీపంలో స్వల్ప భూకంపం

న్యూఢిల్లీ జనవరి 17 — నేటి తెల్లవారు జామున 2 51 గంటలకు రిక్టరు స్కేలుపై 3.5 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఈ భూకంపంతాకిడి ఢిల్లీలోకూడాకన్పించింది

స్వకమంగా నిత్యావసర వస్తువుల పంపిణీకి రాబేరియన్ల సహకారం

—రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహమద్ ఉద్బోధ

న్యూఢిల్లీ, జనవరి 17— ఆమ తదు ప్రాంతాలలోని వాడకందార్ల సౌలభ్యం మేరకు తంపిణీ చేయవలసిందిగా రాష్ట్రపతి ఫక్రుద్దీన్ ఆలీ అహమద్ రోబేరియన్లను సలహా నిచ్చారు.

రోబేరియన్ల జిల్లా సమావేశానికి ఆయన నేడిక్కడ ప్రారంభోత్సవం చేస్తూ, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలలో ఉత్పత్తి పెంచడానికి అన్ని పనులు ఉన్నాయని, అయితే ఉత్పత్తి కంటే కూడా, ఉత్పత్తి అయిన సరుకు పంపిణీ కావడం అన్నది చాలా ముఖ్యమైనదిగా పరిణమించిందని ఆయన అన్నారు.

ప్రతివాడ్డులోను బడు లేక పదిమంది పేదలకు నిత్యావసర సరకుల పంపిణీకి పూనుకోవాలని రాష్ట్రపతి సలహా నిచ్చారు

ఇటీవల జరిగిన వాడకందార్ల సహకార సమితిలో సంఘటితపరచడానికి కృషి చేయాలని. అలాగే వారి అవసరాల మేరకు ప్రభుత్వ నిత్యావసర వస్తువులను సరఫరా చేసేటట్టు చూడాలని ఆయన అన్నారు.

సరకుల పంపిణీలో ప్రభుత్వం కృషికి బదిలుగ సహకారసంస్థలతోడ్పాటు విషయాన్ని రాష్ట్రపతి ప్రస్తావించారు. ఈ సహకార సంఘాల ఏర్పాటుకు ఎక్కువ ధనం అవసరం లేదని. ప్రతివారు కొంత మేరకు తమ కాలాన్ని వినియోగించడమే ప్రధానమని అన్నారు.

ఇటువంటి కృషిపరిణామంగా బ్లాక్ మార్కెటింగును పంపు విద్రోహ శక్తులను అదుపు చేయడం సాధ్యంకాగలదని కూడా ఆయన అన్నారు.

20 అంశాల కార్యక్రమాన్ని రాబేరియన్లు హర్షిస్తున్నారని. నవ భారత నిర్మాణానికి ఉత్సాహమైన కృషి ఒక వంక జరుగుతుండగా తాము నిర్వర్తించగలిగిన పనులు అధ్యక్షుడు శ్రీ జగదీష్ కపూర్ అన్న మాటలను ప్రస్తావించి రాష్ట్రపతి ఈ సలహా నిచ్చారు.

అంగోలా అంతర్యుద్ధం

జర్నలిస్టేతర సిబ్బంది తాత్కాలిక సహాయంపై నిరయ తిరిగి వాయిదా

బొంబాయి, జనవరి 17— జర్నలిస్టులు ఎత్తికొని సిబ్బందికి చెల్లించవలసిన తాత్కాలిక సహాయం నిర్ణయించిన రాజధానిలో నాన్‌జర్నలిస్టు సిబ్బందికి వేజ్‌బోర్డు నేటి సమావేశంలో ఏర్పడినవి.

ఈ సమస్యపై నిర్ణయం గైకొనడానికి మార్చి ఒకటి, రెండు తేదీలలో వేజ్‌బోర్డు తిరిగి సమావేశమౌతుందని అధికారవర్గాలవారు తెలిపారు

68 సం॥లుగా దేశ ప్రఖ్యాతి గాంచిన
నారసింహాలేహ్యం (రిజిస్టర్డు బ్రేండ్‌మార్కు)
పాలమిశ్రీ, సపేదామిశ్రీ, రజతము, కుంకుమపుష్ప మొ॥ అనేక వస్తు సముదాయము. అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి పటుత్వము. మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమమయినది
220 గ్రా॥ డబ్బా రు.6–75. పోస్టేజీ అదనము
పి.శి.ఏ.అండ్ కో. పెనుగొండ, పశ్చిమ గోదావరి జిల్లా
పెద్ద కొట్లాగు, వైద్య సలహా ఉచితము. ఏజెన్సీలు ఇవ్వబడును

1976 జనవరి 18 ఆదివారం	1976 జనవరి 9 సోమవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర పుష్య బహుళ పాడ్యమి: ఉ॥ 8-09 పుష్యమి: ఉ॥ 9-57. వర్జ్యం: రా॥ 9-49 నుంచి 11-19 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర పుష్యశు॥ తదియ రా॥ 3-07 ఆశ్లేష : ఉ॥ 8-11. మఘ: 6-17 వర్జ్యం: రా॥ 7-14 నుంచి 8 44 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

నాటకరంగానికి ప్రోత్సాహం

తెలుగునాట నాటకకళ క్షీణ దశలో వున్నదని, దాన్ని పునరుద్ధరించడం అవసరమని సందర్భంవచ్చిన ప్రతిసారి, ప్రతివారు అంటూ వచ్చిన మాట.

నాటక కళోద్ధరణకు ప్రభుత్వం శక్తి వంచన లేకుండా తోడ్పడగలదని, ప్రతి జిల్లా కేంద్రంలోను ఒక నాటక మందిరం నెలకోనేటట్టు చేయగలదని ఇప్పటికి ఎందరు మంత్రులు, ఎన్నిసార్లు ఉద్ఘాటించారో లెక్క లేదు. ఈ ఉద్ఘాటనలు విని విని, ప్రజలు వాటికి విలువ నివ్వడం కూడా మానివేశారు.

అయితే, ఇన్నాళ్లకు ఇప్పుడు ప్రభుత్వ వాగ్దానాలు క్రియా రూపం ధరించే సూచనలు కనబడుతున్నాయి. అతిత్వరలోనే కనీసం తొమ్మిది పట్టణాలలో నాటక మందిరాల నిర్మాణం ప్రారంభం కాగలదని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ పి రంగారెడ్డి మొన్న హైదరాబాదులో ప్రకటించారు. రంగస్థల కళల అభిమానులకు ఇది ఎంతైనా సంతోషకర వార్త.

తెలుగు నాట ఆధునిక నాటకరంగానికి దాదాపు నూరు సంవత్సరాల చరిత్ర వున్నది. 1920-1930 ప్రాంతాలలో అని చెప్పుకోదగిన ప్రతిష్ఠను కూడా సంపాదించింది. అయినా, మనకు సరైన నాటక మందిరాలుగాని, ప్రదర్శన సదుపాయాలుగాని లేని లోపం నాటికి, నేటికి ఒకే విధంగా వుండిపోయింది. ప్రజలపై సినిమాల ప్రభావం హెచ్చిన తర్వాత నాటకరంగం మరింత అడుగంటింది.

ఇంత మాత్రాన ప్రజలలో నాటకాల పట్ల అభిరుచి, ఆదరణ అసలే మృగ్యమని చెప్పలేము. ఈనాడు ఏవో కొన్ని నాటక సమాజాలు లేని పట్టణమంటూ రాష్ట్రంలో లేదు. ఈ ఔత్సాహిక నాటక సమాజాలే మన నాటక కళ పూర్తిగా క్షీణించిపోకుండా నిలబెడుతున్నాయి అయినా, ప్రత్యేకంగా నాటక ప్రదర్శనలకు అనువైన, అన్ని సదుపాయాలు కలిగిన థియేటరుకు దాదాపుగా ఏ పట్టణం నోచుకోలేదు.

నాటక కళ పురోగతికి సరైన ప్రదర్శన శాల ఎంత అవసరమో ప్రత్యేకించి చెప్పనక్కర లేదు యూరోపియన్ రాజధానులన్నింటిలోను పేరుమోసిన ప్రదర్శన మందిరాలను అలంకరణ చేసుకునే గొప్ప నాటక కర్తలు బయలుదేరడం, గొప్ప నాటక సమాజాలు పరిఢవిల్లడం జరిగింది. నాటక ప్రదర్శనకు అన్ని సదుపాయాలు చేకూర్చడం ముఖ్యావసరమన్న విషయాన్ని మనరాష్ట్రంలో మొదటినుంచి విస్మరించడం జరిగింది

ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయమై శ్రద్ధ వహించడం ముదావహం. నిజాని సినిమా పరిశ్రమ అభివృద్ధిపై కంటె నాటక కళోద్ధరణపైనే ఎక్కువగా ప్రభుత్వం ఆసక్తికనబరచడం అవసరంగా కనిపిస్తుంది. సినిమా పరిశ్రమ సహజంగానే ధనవంతులను ఆకర్షిస్తుంది. నాటక కళను అలా కాక ఎవరో ఒకరు పనికట్టుకుని ప్రోత్సహించవలసిన అవసరం వున్నది. ప్రజలే ఇందుకు పూనుకోవాలని ఇంతవరకు ప్రభుత్వం బాధ్యతను వహించడం వల్లనే, వీసమెత్తు అయినా పని జరగలేదు

ఇప్పుడు అలాకాక, ప్రభుత్వం ప్రతి జిల్లా కేంద్రంలోను ఒక నాటక మందిరానికి అయ్యే ఖర్చులో సగం భరించడానికి ముందుకు వస్తున్నది మిగిలిన సగంలో సగాన్ని తిరుపతి దేవస్థానం భరించగా, తక్కిన వ్యయానికి ప్రజల నుంచి నిధులను సేకరించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చురుకుగా వ్యవహరిస్తే అనతికాలంలో మనకు కనీసం కొన్ని పెద్ద పట్టణాలలో మంచి నాటక మందిరాలు నెలకొనే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం ఒక్కొక్క మందిరానికి కాగల వ్యయం అంచనా పదిలక్షలు. జాప్యం చేసినకొద్దీ ఈ అంచనా పెరగగలదు గమనార్హం. ఈ నిర్మాణ కార్యక్రమాన్ని వాయిదా వేస్తూ పోవడం మంచిది కాదని మనవి.

పిల్లలపై ప్రత్యేకాహార కార్యక్రమం ప్రభావం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 17— పెక్కు కారణాలవల్ల, ప్రత్యేక పౌష్టికాహార కార్యక్రమం రాష్ట్రంలోని అన్ని పట్టణాలలోను ఒకేవిధంగా లేదు హైదరాబాద్‌లోని హోమ్‌సైన్సు కాలేజికి చెందిన నిపుణుల బృందం ఈ కార్యక్రమం గురించి జరిపిన పరిశీలన నివేదికలో ఈ సంగతి వున్నది

హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, వరంగల్ కర్నూలులో ఈ పరిశీలనలు- కార్యక్రమం వలన కలిగిన ప్రభావం జరిగాయి ఈ ప్రాంతాల నిపుణులలో హోమ్ సైన్సు కాలేజిలో ఆహారపదార్థాలు, పుష్టి (ఫుడ్ అండ్ న్యుట్రిషన్) విభాగం అధినేత, ఆ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టరు శ్రీమతి పి.పుష్పమ్మ, ముగ్గురు అబ్జర్వేటర్ ప్రొఫెసరు, నలుగురు సీనియరు రీసెర్చి అసిస్టెంట్లు వున్నారు.

నలభై లక్షల రూపాయల ఖర్చుతో మధ్యాహ్న భోజనం పిల్లలు మామూలుగా తినే ఆహారానికి తోడు పుష్టినిచ్చే (న్యూట్రిషెంటరీ ఫుడ్) ఆహారం సప్లయిచేసే బృహత్ కార్యక్రమాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రారంభించాయి ఈ కార్యక్రమం (పకారం మురికివాడలలో నివసించే- పాఠశాలలలో చేరినట్టి పిల్లలలోను, గిరిజన ప్రాంతాలలోని పిల్లలలోను ఆహార పుష్టి కొరతను నివారించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది ఈ కార్యక్రమం పేరు 'ప్రత్యేక పుష్టి కార్యక్రమం'

ఇతర పట్టణాలలోపోలిస్తే ఈ ఆహార సౌకర్యం లభిస్తున్న హైదరాబాద్‌లోని పిల్లల సాంఘిక, ఆర్థిక పరిస్థితులు మెరుగ్గా వున్నాయని ఈ నిపుణులతో మాట్లాడి చేసిన నివేదికలో వున్నది. హైదరాబాద్‌లో ఈ "న్యూట్రిషెంట్ ఫుడ్"ను మామూలు ఆహార ఎదార్థాలకు బదులుగా వాడుతున్నారు కాబట్టి దాని వలితం పిల్లల బరువులోగాని కండ పుష్టిలోగాని కన్పించడం లేదని నివేదికలో వున్నది.

బాలురలో కంటే బాలికలలో ఎక్కువలో ఈ ఆహారం ప్రభావం కన్పిస్తున్నదని, దీనికి కారణం బహుశా ఇండ్లలో వారికి బాలికంత ఆహారం లభించకపోవడమే కారణాన ఈ న్యూట్రిషెంట్ ఫుడ్ నేరుగా మామూలు ఆహారంగా తినడం అయివుంటుందని నివేదికలో వున్నది. ఈ కారణాననే దీని వల్ల బాలికలకు ఈ ఆహారం వల్ల అధిక ప్రయోజనం చేకూరింది.

రాష్ట్రంలోని మిగతా పట్టణాలలో పోలిస్తే హైదరాబాద్‌లో రక్తహీనవ్యాధి (ఎనీమియా) తక్కువగా వున్నది దీనికి కారణం-హైదరాబాద్‌లో నివసించే అదాయాలవారు అకు కూరలు ఎక్కువగా వాడడం కావచ్చు. మిగతా కూరగాయలన్నింటి కంటె అకు కూరలు చౌకగదా

వివిధ పట్టణాలలో ఈ ఆహారాన్ని సంపిణీ చేయడంలో లోపాలను ఈ నివేదిక పేర్కొన్నది.

విశాఖపట్టణంలోని పిల్లలకు సప్లయి చేసే ఈ ఆహారంలో మరికొన్ని విటమిన్లను, లైసీన్‌ను (మినరల్స్) చేర్చడమవసరమని నివేదికలో వున్నది

విజయవాడలో ఈ ఆహారం సప్లయి చేసే పిల్లల శరీరం బరువు ఇతర కొందరలలో అంత వుద్దమాదు కన్పించలేదు ఈ పట్టణంలోని తక్కువ అదాయం వచ్చే కుటుంబాలకు చెందిన పిల్లలకు కూడా వారు మామూలుగా తినే ఆహారంలోనే మాంసకృతులు కెలోరీలు వారి నన్ని లభ్యంకావడం కావచ్చు.

గుంటూరులో ఈ ఆహారం సంపిణీలో పొరపాటు జరిగింది. ఈ ఆహారం పిల్లలకు సప్లయి చేసే బాధ్యత ఒక సంస్థకు అప్పగించారు. ఆ సంస్థ ఈ ఆహారాన్ని పిల్లలకు సప్లయి చేయకుండా బయట అమ్మివేసింది. ఈ విషయం పత్రికలలో వచ్చిన తరువాత ఆ సంస్థ ఆ పని మానివేసింది.

వరంగల్‌లో ఈ ఆహారం సప్లయి చేసే పిల్లలలో రక్తహీనత, విటమిన్ల కొరత ఎక్కువగా వున్నది.

ఈ నిపుణులు ఈ పట్టణాలన్నింటిలో సేకరించిన వివరాలవల్ల చేరిన అంశం ఇది. పాఠశాలలలో చేరవలసిన అసగా అయిదేండ్లలోపు వయస్సు పిల్లల ఆహారంలో లోపం (ప్రొటీన్) సూచనకృతులు తక్కువగా వుండడం- "ఏ" విటమిన్ "బి"కాంప్లెక్స్" తక్కువగా వుండడం. దీని వలితంగా వారిలో రక్తహీన వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయి కాబట్టి వారు తినే ఆహారంలో విటమిన్లను 'మినరల్స్'ను అధికంగా చేర్చడమవసరమని ఈ నిపుణులు అభిప్రాయపడినారు.

సంక్షుప్త వార్తలు

మరణశిక్ష వాయిదా: సుప్రీంకోర్టు నిర్ణయం

న్యూఢిల్లి, జనవరి 17— ఢిల్లి బాలుడు అమృత్ టూవర్‌గుప్త మరణశిక్షను ఈ నెల 30 వ తేదీ వరకు వాయిదా వేయాలని సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది.

హత్యానేరంపై ఆ బాలునికి ఢిల్లి సెషన్స్ కోర్టు మరణదండన 1960 లో విధించింది. కడచిన డిసెంబరులో హైకోర్టు ధృవీకరించింది.

గుప్తాకు మతిభ్రమించిందని అందువల్ల శిక్ష రద్దుచేయాలని అతని తరపున ప్రత్యేక అనుమతి అప్పీలు పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్టే మంజూరు చేసింది అట్టడైన ప్రభుత్వ వైద్యునితో పరీక్ష జరిపించాలని కోర్టు ఆదేశించింది.

స్పెయిన్‌లో మహిళల నిరసన ప్రదర్శనలు

మాడ్రిడ్, జనవరి 17— స్పెయిన్‌లో 40 సంవత్సరాల తరువాత మొట్టమొదటిసారిగా రెండు వేల మంది మహిళలు మొన్నరాత్రి మాడ్రిడ్‌లో నిరసన ప్రదర్శనలు చేశారు పోలీసులు దాష్టీకాలకు ఎగబడ్డారు

క్షమాభిక్ష ప్రకటన జరగాలని నినాదాలు చేశారు వీరివల్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

సిర్సిల్లలో గ్రామీణ విద్యుత్ సహకార సంఘం ఏర్పాటు

కర్నూలు, జనవరి 17— దేశంలో ఏర్పాటు చేయబడిన అయిదు ప్రయోగాత్మక గ్రామీణ విద్యుత్ సహకార సంఘాలలో ఆంధ్రప్రదేశ్‌లోని సిర్సిల్ల ఒకటి ఈ సొసైటీలకు విద్యుచ్ఛక్తి అందిన 795 గ్రామాలలో 608 గ్రామాలకు విద్యుత్ లభించింది అనగా లక్ష్యంలో 76 శాతం నెరవేరింది.

బంగ్లాదేశ్‌లో జనవరి ఎగుమతి జాతీయం రద్దు

ఢాకా, జనవరి 17— ప్రయివేటు రంగంలో జరిగే ఎగుమతి వ్యాపారానికి బంగ్లా ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛ ఇచ్చి నందువల్ల గుత్త సంస్థలుచేసే జనవరి ఎగుమతి వ్యాపారం జాతీయకరణను ప్రభుత్వం తొలగించింది

చిరుతపులి కాల్చివేత

న ఢిల్లీ, జనవరి 17— గిర్ వన్యమృగ సంరక్షణ కేంద్రం పరిసరాలలో ప్రజలను భీతావహం చేసున్న చిరుత పులిని కేంద్రం సూపరింటెండెంట్ లాల్‌పూరు సమీప గ్రామంలో నిన్న సాయంత్రం కాల్చివేశారు.

పశువులను ఆ పులి చంపివేసింది దానిని ఎట్టుకొనడానికి వన్యమృగ సంరక్షణ కేంద్రం ఆఫీసర్ వలపన్నినట్టు, అయితే ఆకస్మిక గాయాకి ఒక పశువుపై ఎదిలోయినట్టు, అంతలోనే అప్రమత్తంగా వున్న సూపరింటెండెంట్ దానిని కాల్చి చంపివేసినట్టు తెలుస్తున్నది

ఢిల్లీలో తెలుగువారి సంక్రాంతి వేడుకలు

ఉత్తర భారతీయులకు సంక్రాంతి పెద్ద పండుగకాకున్నా సంక్రాంతి చిహ్నాలైన ముగ్గులు, ముద్దబంతిపూలు, గొబ్బిళ్ళు, మామిడి తోరణాలు ఢిల్లీలోగల తెలుగువారి నివాస ప్రాంతాలను వేలెత్తి చూపాయి

ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ మాధ్యమిక పాఠశాలలో బాలల క్రీడోత్సవాల సందర్భంలో విద్యార్థి పోషకులకు కూడా ఆహ్వానకర్తగా అటలపోటీలు నిర్వహించబడగా, లజపత్‌నగర్ తెలుగువారు దక్షిణ ఢిల్లి ఆంధ్ర సంఘం ఆధ్వర్యాన పుడుపోతుదాస్ టాండన్ గ్రంథాలయం తెలుగు విభాగం అయిదవ వార్షికోత్సవాలు ఘనంగాజరుపుకొని, ఆ సందర్భంలోనే "రామాలయం" చిత్ర ప్రదర్శనను ఏర్పాటుచేసుకుని, ఆనందంగా తిలకించారు

గ్రంథాలయంలో, నాటుగువేల తెలుగు పుస్తకాలతో తెలుగు విభాగాన్ని ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు

డాక్టర్ సి. వి. ఎస్ రత్నం, శ్రీ వి. వి దాస్ అధ్యక్ష, కార్యదర్శులుగా వున్న ఈ సంస్థ గత సంక్రాంతి నుంచి ఈ సంక్రాంతి వరకు నిర్వహించిన కార్యక్రమాలు ప్రతిబింబించే డాయిరిక్రాలతో ఎత్తిక ప్రచురణలతో గ్రంథాలయం కోసం సంతరించిన నూతన పుస్తకాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు

ఈ సందర్భంలో జరిగిన సభకు డాక్టర్ రత్నం అధ్యక్షత వహించారు 'వర్కింగ్ అప్ ది పిపుల్స్ సొసైటీ" స్థానికవిభాగం అధినేత శ్రీ వేంకటరామ్ ఈ ఉత్సవంలో ప్రధాన అతిథిగా పాల్గొన్నారు

విద్యార్థులు, అధ్యాపకులు, పాఠశాల యాజమాన్యవర్గం మధ్య వుండే సత్సంబంధం పరస్పర అన్యోన్యతలు, అవగాహనలు ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ మాధ్యమిక పాఠశాల క్రీడోత్సవాలు పక్కగా వెల్లడిచేశాయి

ప్రధానోపాధ్యాయిని శ్రీమతి లీలా చక్రం మ్యూజికల్ చైర్స్‌లో ప్రథమలుగా నెగ్గినపుడు పిల్లలంతా ఆమెను ఎగురవేసి తమ కేరింతలు తెలిపినంత సంతోషం వ్యక్తంచేశారు.

అలాగే పనికందులు విచిత్రవేష ధారణలోను, పాటలు పాడడం ద్వారాను

న్యూఢిల్లీ లేఖ

నిర్వహించిన వున్న పలువిధ వేడ్లతోచిన సందర్భంలో విద్యార్థి పోషకులు అధ్యాపకుల కోరికపై ఉపన్యాసం చదవడం ప్రేక్షకులకు ఒక అనుభవాన్ని సమకూర్చింది విచిత్ర వేషధారణ లో ప్రథమస్థానం వర్యాయం ఈ ఏడాది ఇతర ప్రాంతాలలో వున్న తెలుగు పాఠశాలల పాపలు కూడా పాల్గొన్నారు.

అడుగున్నర ఎత్తులేని పనికందులు, వధూవరులుగా, ఇందిరా గాంధీగా, పురోహితులుగా, కోయదంపతులుగా, నానాజాతి మహిళల వేషాలు ధరించి అందుగొంకు లేకుండా, తమ అధ్యాపకుల కనుసైగల క్రమంలో ఆహూతుల సమక్షంలో చైక్ మాండుకు వచ్చి తమ ప్రతిభను చాటి వెళ్ళారు.

శ్రీ వి.వి.ఎస్ రత్నం బహుమతులువంచిన అనంతరం విచిత్రవేషధారణలో పాల్గొన్న కొందరుపనికందులనాకూ 'ప్రైజ్ కూపాలు' అవి హరం చేయడంలో యాజమాన్యం వర్గంవారు తోడ్పాటు కలిగించుకొని అందరికీ ప్రైజులు ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు ప్రైజులు దొరకని పనికందులను ఓదార్చడం తల్లిదండ్రులకు సాధ్యం కానివిధంగా పరిణమించింది.

యాజమాన్యవర్గంలో ఒకరైన శ్రీ టి. రామచంద్రరావు, తమ వ్యక్తిగత తలిదండ్రుల జ్ఞాపకార్థం ఉత్తమ విద్యార్థి, ఉత్తమ విద్యార్థినికి వచ్చే సంవత్సరం నుంచి రోలింగ్ షీల్డ్ బహూకరించనున్నట్టు ప్రకటించారు.

ఈ పాఠశాల భవనాల నిర్మాణానికి గాను లక్ష రూపాయల విలువచేసే స్థలాన్ని ఉచితంగా సేకరించడంలో శ్రీ రావు అవిరళ కృషిచేశారు. భవనాల నిర్మాణం ఇంకా మొదలుకావలసి వున్నా ప్రస్తుతం పాఠశాల షెడ్లలో నిర్వహించబడుతున్నది.

విచిత్ర వేషధారణలో పాల్గొన్న చిన్నారి పాపలు :- జనక్‌పురి పాఠశాల నుండి : కె. ఉష, ఎ. చంద్రశేఖర్, కె శిల్పి, వి ప్రియంవద, వై. మాధవి, ఆర్ సవిత, కరోల్‌బాగ్ పాఠశాల నుంచి - వి మధుసూదన్, బి. శైలజ, డి. సత్యశ్రీ, ఎస్. ఎ ద్మ ప్రియ, బి సుమణి, డి ఎద్మావతి, జి. కామేశ్వరి, విజయలక్ష్మి, డి ఉమ, జి సుధర్న, కె. విజయలక్ష్మి, వి వి. శ్రీనివాసి. సి. ఎస్ కామేశ్వర్, ఎం లక్ష్మీఎనన్న, లజపత్‌నగర్‌నుండి :- డి. రమణి, సువీత, సౌమ్య శ్రీ.

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి, న్యూఢిల్లీ

జనవరి 31 వ తేదీ కొత్త పైమాసిక ఢిల్లీపిలిగా పదవీ స్వీకారం చేయనున్న ఎయిర్ చీఫ్ మార్షల్ హెచ్ ముల్గావ్‌కర్

ఫ్యాక్టరీల చట్టానికి త్వరలో సమగ్ర సవరణ

—రాజ్యసభలో మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, జనవరి 17— ఫ్యాక్టరీల చట్టాన్ని సమగ్రంగా సవరించడానికి ప్రభుత్వం పూనుకున్నదని కార్మిక మంత్రి శ్రీ వి రమణారెడ్డి నిన్న రాజ్యసభలో వెల్లడించారు.

ఈ సందర్భంగా సమగ్రమైన బిల్లు ముసాయిదాను తయారుచేయడం జరుగుతున్నదని ఆయన వెల్లడి చారు

20 మందికి మించి మహిళలు పని చేసే ఫ్యాక్టరీలో వారి చంటిపిల్లల సంరక్షణ నిమిత్తం 'క్రెచ్'ల ఏర్పాటు పనులు ప్రస్తుత చట్టాన్ని సవరించాలని కోరుతూ కాంగ్రెస్ సభ్యురాలు శ్రీమతి పందావరి ప్రభావతి ప్రవేశపెట్టిన బిల్లుపై ప్రసంగిస్తూ శ్రీ రమణారెడ్డి ఈ విషయం వెల్లడించారు

క్రెచ్‌ల ఏర్పాటులో పాటు కార్మిక సంక్షేమానికి సంబంధించిన అన్ని అంశాలను ఈ ముసాయిదా బిల్లు రచన సందర్భంలో పరిగణలో తగలమని శ్రీ రెడ్డి హామీనిచ్చినప్పటికి శ్రీమతి పందావరి తన బిల్లును ఉపసంహరించుకున్నారు.

ఈ బిల్లు ఉద్దేశ్యాలలో కాను ఏకీభవిస్తున్నాను, క్రెచ్‌ల ఏర్పాటు సమయంలో అవసరమైతే సాంఘిక సంక్షేమ శాఖల తోడ్పాటును స్వీకరించడం జరుగుతుందని మంత్రి అన్నారు

చక్కెర ఎగుమతుల వల్ల 168.1 కోట్లు ఆదాయం

న్యూఢిల్లి జనవరి 17— గత సంవత్సరం ఎప్రిల్ నుంచి ఆగస్టు నెలాఖరు వరకు 168.1 కోట్ల రూపాయలు విలువ గల చక్కెర ఎగుమతి జరిగినట్టు వాణిజ్య శాఖ సహాయమంత్రి శ్రీ వి ఏ. సింగ్ నిన్న లోక్‌సభలో ఒక ప్రశ్నకు జవాబుగా వెల్లడించారు

168.8 కోట్లు విలువగల ఇంజనీరింగ్ సామాగ్రి, 10.75 కోట్లు విలువగల జనుము సరుకులు 81.4 కోట్లు విలువగల తేయాకు, 72.5 కోట్లు విలువగల ఇనుము ఖనిజం కూడా ఎగుమతి అయ్యాయి. పైన పరకుల ఎగుమతుల ద్వారా లభించిన ఆదాయం వివరాలను శ్రీ సింగ్ తన జవాబులో వెల్లడించారు.

1974 వ సంవత్సరం ఇదే కాలంలో చక్కెర ఎగుమతులవల్ల 77.3 కోట్లు మాత్రమే లభించింది చక్కెర ఇంజనీరింగు వస్తువుల ఎగుమతులు కూడా గణనీయంగా పెరిగినట్టు ఈ వివరాలవల్ల తెలుస్తున్నది.

గత సంవత్సరం ఏప్రిల్-జూలై కాలంలో 880.7 కోట్ల విలువగల పెట్రోలియం, పెట్రోలియం సరుకులు దిగుమతి అయ్యాయి అయితే 1974 లో దిగుమతి అయిన పెట్రోలియం సరుకుల విలువ కంటె 1975లో దిగుమతి అయిన వాటి విలువ స్వల్పంగా తగ్గింది

టి. వి. సెట్ల ధరల తగ్గింపుకు సిఫారసు

న్యూఢిల్లి జనవరి 17— విదేశాలలో తయారైన టెలివిజన్ సెట్లు సామాన్య ప్రజలకు అందుబాటులో వుండే విధంగా వాటి ధరలను తగ్గించడానికై ప్రభుత్వం తగు చర్యలు గైకొనాలని లోకసభ అంచనాల సంఘం ప్రభుత్వానికి సిఫారసు చేసింది.

ఈ సంఘం 66వ నివేదికలో సిఫారసు చేయడం జరిగింది ఈ నివేదికను అంచనాల సంఘం చైర్మన్ శ్రీ ఆర్ కె. సిన్హా నిన్న లోకసభలో సమర్పించారు

టెలివిజన్ సెట్లపై ధరలు అధికంగా వుండడానికి కస్టమ్స్ సుంకాలు, సెట్లకు అవసరమైన ట్యూబుల ఖరీదు అధికంగా వుండడం కారణం గనుక వాటిపై తగ్గింపుకు చర్యలు గైకొనవలసిందిగా లోగడ చేసిన సిఫారసుపై స్పష్టమైన చర్యలను వేటినీ గైకొనడం జరుగలేదని కూడా ఈ సంఘం పేర్కొన్నది

టెలివిజన్ వ్యాప్తికి దోహదం చేయడానికి, విదేశీ మార్కెట్ రేట్లలో పోల్చదగిన ధరలను మన దేశంలో కూడా సెట్లు లభించేటట్లు చేయడానికి వీటి ధరలను తగ్గించడానికై తగు చర్యలను గైకొనడం అవసరమని ఈ సంఘం స్పష్టంచేసింది

తిరుపతి-హాతీరామ్‌జీ మఠం మహంత్ సస్పెన్షన్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి జనవరి 17— హాతీరామ్‌జీ మఠం మహంత్ దేవేంద్రదాసుపై వచ్చిన ఆరోపణల దృష్ట్యా అయనను మహంతు పదవినుంచి సస్పెండ్ చేసి మహంత్ అధికారాలను ఎండోమెంట్సు శాఖ అసిస్టెంటు కమిషనరు స్వాధీనం చేసుకున్నారు. దక్షిణ భారతంలోని పెద్ద మఠాలలో శ్రీ హాతీరాం మఠం ఒకటి.

ఇదివరలో ఆ మఠాధిపతి రామదాసు పైనకూడా ఇదే విధంగా ఆరోపణలురాగా ఎండోమెంట్సు శాఖ అయనను పదవి నుంచి సస్పెండు చేసి సంస్థను స్వాధీనం చేసుకున్నది. దేవేంద్రదాస్ ఇటీవల హాతీరాం మఠాధిపతి బాధ్యతలను స్వీకరించారు.

జిమ్ కార్బెట్ గౌరవార్థం ప్రత్యేక తపాలాబిళ్ళ

న్యూఢిల్లి, జనవరి 17— భారతీయ వన్య మృగాలపట్ల ఎక్కువ అభిమానం గల జిమ్ కార్బెట్ గౌరవార్థం ఆయన శతజయంతి సందర్భంగా తంతి తపాలాశాఖ బహుళ రంగులలో 25 పైసల ప్రత్యేక స్టాంపును వచ్చే 24వ తేదీన విడుదల చేస్తున్నది.

ఈ ప్రత్యేక స్టాంపును గతసంవత్సరం డిసెంబరు రెండవ తేదీన విడుదల చేయాలని అనుకున్నారు. అప్పటికి ఆ స్టాంపుపై పెద్దపులి బొమ్మకూడ వుంటుంది.

వడ్డీల చెల్లింపుకై ఇండియాను ప్రపంచ బ్యాంకు సంస్థచే 15 కోట్ల డాలర్ల సబ్సిడీ

న్యూఢిల్లి జనవరి 17— ప్రపంచ సంస్థల నుంచి తీసుకొన్న అప్పులపై వడ్డీలు చెల్లించడానికిగాను ప్రత్యేక అప్పుల పథకం నుంచి ఇండియాకు 15 కోట్ల డాలర్లు లభించనున్నవని ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎస్ ఎ కొల్ నిన్న ప్రకటించారు

ప్రపంచ బ్యాంకులో ఏర్పాటుచేయబడిన ప్రత్యేక సంస్థ ద్వారా మొత్తం 60 కోట్ల డాలర్లు చేరుకు అప్పు సహాయం చేసే స్థితిలో వుంది.

ఇమేజాలో ఇటీవల జరిగిన అంతర్జాతీయ ప్రవాసభారతీయ అభివృద్ధి కమిటి, ప్రపంచ బ్యాంకు సమావేశాలకు వెళ్ళిన భారత ప్రతినిధివర్గానికి శ్రీ ఎమ్. వి. కొల్ నాయకత్వం వహించారు

అప్పులు తీర్చడానికి దేశాలు చెల్లించవలసిన వడ్డీలను సబ్సిడీలు ఇచ్చేందుకుగాను దేశాలు ఇచ్చిన విరాళాల నుంచి మొత్తం 60 కోట్ల డాలర్లు మొదట సహాయం చేయడం జరిగింది ఈ సంస్థ ఇచ్చే సబ్సిడీపై వడ్డీ ప్రపంచ బ్యాంకు ఇచ్చే 8.5 శాతం వడ్డీ అంతర్జాతీయ అభివృద్ధి సంఘం ఇచ్చే 0.75 శాతానికి మధ్యస్థంగా వుంటుందని శ్రీ కొల్ అన్నారు.

ఈ ప్రత్యేక సంస్థ ప్రారంభంగా 1976 నుంచి ఎదాదిపాటు ఎని చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

క్రీడా భిరామం

న్యూజిలెండ్‌తో క్రికెట్ పోటీలు

క్రికెట్ గారి ఆస్ట్రేలియా వైపుచూస్తుంది న్యూజిలెండ్ వైపు చూస్తుంది. నాలుగు నెలలపాటు జరిగే భారతీయ క్రికెట్ జట్టు పర్యటన ప్రారంభమైంది మొదట న్యూజిలెండ్‌లోను, ఆ తర్వాత వెస్టిండీస్‌లోను ఇండియన్ టీము ఆడుతుంది. ఇండియన్ క్రికెట్ బాగా ఎదిగినది ఏమిటో ఈ పర్యటనలో విస్తారితమవుతుంది. కడచిన కొన్నేళ్ళలో క్రికెట్ టెస్టు అంటె దాదాపుగా అభిమానులలో ఉత్సుకత ఉత్సాహం. విజయ వార్తలను ఇస్తూనే ఇంటిదోయాలు అప్పుడు మొదటి స్థానం కోసం ఆస్ట్రేలియాలో ఇండియా పోటీ పడింది. ఆ తర్వాత వరుసగా పొందినన ఎదాజయాలు ఇండియాను అగ్రశ్రేణి జట్టుగా నిలిపివేశాయి.

ఇట్టి నేపథ్యంలో జరుగుతున్న ఈ పర్యటన ఇండియన్ జట్టు ఎ రొంతెం పోరాడబడేదీ చూపిస్తుంది. గౌరవ ప్రదమైన స్థాయి పొందిన స్వదేశంలోని అభిమానులు తప్పక అనందిస్తారు కొత్త నాయకుడు పేడి పారర్యంలో ఎందరో యువకులు. కొత్తవారితో కూడిన ఈ జట్టు అట్టి ప్రతిభ కనపరిచే, మేరి కొంత కాలం పాటు భారత జట్టుకు ఒక రూపం స్థిరమవుతుంది(ఫాస్ట్ బౌలర్ల అస్థిరత ఎల్లప్పుడూ వుండేదే మనకు!)

వెస్టిండీస్ విషయం అటా వుంచితే న్యూజిలెండ్ పై ఇండియా ఎప్పుడూ అధిక్యత కనపడుతూనే వచ్చింది రెండు రోజుల క్రితం సెంట్రల్ డిస్ట్రిక్టు జట్టుపై ప్రారంభమైన పోటీలో కూడా ఇండియన్ జట్టుకే అధిక్యత కనపడినది ఇది సుభారంభమే. అయితే టెస్ట్ మ్యాచ్‌లకు, సాధారణమైన పోటీలకు ఎంతో వ్యత్యాసం వుంటుంది. టెస్ట్‌లలో అనుభవజ్ఞులైన గవాస్కర్, విశ్వనాథ్‌లపై బ్యాటింగ్ భారం వుంటుంది స్పిన్నర్లిద్దరు ఎన్నడూ నిరాశపరచలేదు

పాత చరిత్ర

న్యూజిలెండ్‌లో గతంలో జరిగిన నాలుగు సీరీస్‌లో మూడునాడు ఇండియా గెలిచింది ఇందులో చివరగా జరిగిన 1969 సీరీస్ డ్రా అయింది. ఇది ఇండియాలో జరిగింది అంతకుముందు 1955-56 లో 1-0తో 1965 లో 1-0 తో, 1969 లో 3-1 తో సాధించిన విజయాలు ఇప్పటి పర్యటనకు ఉత్తేజం కలిగించాలని అభిమానులు కోరుకుంటారు. ఇందులో 1967 విజయం న్యూజిలెండ్‌లోనే ఇండియా సాధించింది విదేశాలలో తొలి టెస్ట్ విజయాన్ని ఈ సీరీస్‌లోనే ఎటాడి సారథ్యంలో ఇండియా సాధించింది. తరువాత పటౌడీ సాధించిన విజయాలకు అది పేరణ కలిగించిందేమో కూడా!

ఫిబ్రవరి 21 వ తేదీ వరకు జరిగే పోటీలలో పేడీ పరివారం దాదాపుతో వేచి చూడాలి! ఇప్పుడు సెంట్రల్ డిస్ట్రిక్టులో జరుగుతున్న మ్యాచ్ తర్వాత జరిగే పోటీలు ఏ విధంగా వుంటాయి

జనవరి 19: వెలింగ్టన్‌లో ఒకరోజు పోటీ జనవరి 20, 21, 22 తేదీలలో హామిల్టన్‌లో ఉత్తర జిల్లాలతో మూడురోజుల పోటీ

మొదటి టెస్ట్ ఆక్లండ్‌లో జనవరి 24 25, 26 28 29 తేదీలలో జరుగుతుంది. 1968 లో జరిగిన పర్యటనలో ఇక్కడి న్యూజిలెండ్‌ను 272 పరుగుల తేడాతో ఇండియా ఓడించింది. [illegible] రోజుల పోటీ జరుగుతుంది

రెండవ టెస్ట్ ఫిబ్రవరి 5, 6, 7, 8, 10 తేదీలలో క్రైస్ట్‌చర్చ్‌లో జరుగుతుంది 1968లో ఇక్కడి జరిగిన టెస్టులో అదువిక్టెట్టలో ఇండియా ఓడిపోయింది

మూడవ టెస్ట్ ఫిబ్రవరి 13, 14, 15, 17, 18 లలో వెల్లింగ్టన్‌లో జరుగుతుంది. 1968 పర్యటనలో న్యూజ

అంగోలాలో దక్షిణాఫ్రికా జోక్యంపట్ల తీవ్ర వ్యతిరేకత

శ్రీమతి గాంధికి ప్రెసిడెంట్ నైరేరే వివరణ

న్యూఢిల్లీ, జనవరి 16— అంగోలాలో దక్షిణాఫ్రికా జోక్యంపట్ల తమ తీవ్రవ్యతిరేకతను టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరే నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధితో జరిపిన చర్చలలో వ్యక్తం చేశారు.

అంగోలా సమస్యను పరిష్కరించడం ఆఫ్రికా ఐక్యతా సంస్థ సమావేశం వివరమైన చోటనే ఇక్కడకు వచ్చిన ప్రెసిడెంట్ నైరేరే అంగోలాలో దక్షిణాఫ్రికా ప్రవేశం అనావశ్యకమని వివరించారు. అంగోలా పరిణామాలను ఆయన సంక్షిప్తంగా వివరించారు.

90 నిమిషాలపాటు జరిగిన చర్చలలో ప్రపంచ సమస్యలే ప్రాధాన్యం వహించాయి. ఉభయ దేశాలకు సంబంధించిన సమస్యలను మంత్రుల స్థాయి సమావేశం చర్చిస్తుంది. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేటిరాత్రి ఆయన గౌరవార్థం విందు చేశారు. ఆ సందర్భంలో వారి చర్చలు కొనసాగాయి.

ప్రపంచ సమస్యలను గురించి చర్చించామని, ఉభయ దేశాల మధ్య సంబంధాల గురించి మంత్రులస్థాయి సమావేశాలలో చర్చిస్తారని నేటి సమావేశానంతరం ప్రధాని వివరించారు.

ఆఫ్రికా సమస్యల గురించి అంగోలా మొదలైన విషయాలపై మనకు ఆసక్తి ఉన్నది. అంగోలాలో ఎం. పి. ఎల్. ఎ. ప్రభుత్వాన్ని టాంజానియా గుర్తించింది. ఆ దేశంలో దక్షిణాఫ్రికా జోక్యం వారికి ఇష్టంలేదు" అని ప్రధాని అన్నారు.

మూడు వికెట్ల నష్టానికి 74 పరుగులు

భారత జట్టుతో జరుగుతున్న క్రికెట్ పోటీలో న్యూజిలాండ్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ స్కోరు

వెలింగ్టన్, జనవరి 16— న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న భారత జట్టుతో జరుగుతున్న క్రికెట్ పోటీలో సెంట్రల్ డిస్ట్రిక్ట్సు జట్టు నేడు రెండవరోజు ఆట ఆలస్యానికు రెండవ ఇన్నింగ్స్‌లో మూడు వికెట్లకు 74 పరుగులు చేసింది.

సెంట్రల్స్ డిస్ట్రిక్ట్స్: 132, మూడు వికెట్లకు 74.

ఇండియా: 259.

22 పరుగులకు బొంబాయి ఆలౌట్

బొంబాయి, జనవరి 16— ఇక్కడ జరుగుతున్న రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌లో నేడు బొంబాయి జట్టు 222 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఆ తర్వాత హైదరాబాద్ జట్టు వికెట్ నష్టపోకుండా నేడు పరుగులు చేసింది.

వరుసగా రోజులు జరిగే ఈ పోటీలలో హైదరాబాద్‌కువచ్చిన స్పిన్నర్ శ్రీ రామారావుజీ అద్భుతంగా బౌల్ చేశారు.

నెల్లూరులో జర్నలిస్టుల హౌసింగ్ కాలనీ

మంత్రి శ్రీ ఆనం సందర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, జనవరి 17— ఆంధ్ర పత్రికా హౌసింగ్ సొసైటీ నిర్మిస్తున్న కార్మికుల అర్బనియన్ హౌసింగ్ కాలనీని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి శ్రీ ఆనం వెంకటరెడ్డి సందర్శించారు. అక్కడ జరుగుతున్న నిర్మాణ కార్యక్రమాన్ని ఆయన తనిఖీచేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు చేజారకుండా చర్యలు తీసుకోవడం గురించి వివరించారు.

ఇక్కడ అర్బనియన్లు 22 ఇళ్ళు నిర్మిస్తున్నారు.

కాకినాడలో లాల్ బహదూర్ వర్ధంతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, జనవరి 17 — మాజీ ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి 9వ వర్ధంతి మొన్న స్థానిక బాపూజీ మార్కెట్టులో జరిగినది. శ్రీ వి. ఎస్. రామారావు పటేల్ అధ్యక్షత వహించారు. సర్వశ్రీ ఎస్. సత్యనారాయణమూర్తి, పెద్దిరెడ్డి లక్ష్మీనారాయణ మొదలైన రాష్ట్ర ప్రముఖులు మాట్లాడారు.

ప్రచారం

కాకినాడ, జనవరి 17 — కేంద్ర ప్రభుత్వ క్షేత్ర ప్రచార శాఖ వారు గ్రామ దర్శన్ వారు ఇక్కడి ఇటీవల రెండు రోజులపాటు జరిపిన ప్రచార శ్రీమతి ఇందిరా గాంధి 10 సూత్రాల ప్రణాళిక ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎనిమిదింటితో కూడిన సంగీత, నృత్య ప్రదర్శనలు ఇచ్చారు.

వివేకానంద జయంతి

కాకినాడ, జనవరి 17 — స్థానిక వివేకానంద సేవా సంఘం ఆధ్వర్యాన ఇటీవల వైభవోపేతంగా జరిగిన వివేకానంద 114 వ జయంతి తరిగినది వివరించారు శ్రీ వి.వి.ఎస్. వాతుల అధ్యక్షత వహించారు.

ముఖ్య అతిథి శ్రీ దెందుకూరి సూర్యనారాయణ ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ సోమంచి అనంత లక్ష్మి గారు స్వాగతం పలికారు. పట్టణ శ్రీ కాపర్తి సత్యనారాయణమూర్తి, మాదిపాటి అప్పలరాజు సత్యనారాయణరావు, వి.వి.ఎస్. మధ్యు మొదలైనవారు మాట్లాడారు.

తంతి, తపాలాశాఖ సిబ్బంది కోర్కెలను పరిష్కరించడానికి తీసుకోవలసిన కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి శ్రీ జగన్నాథరావు జోషి పార్లమెంటులో ప్రకటించారు.

పరిశీలిత ప్రకటన

రాజకీయం

[illegible] వి. ఇటీ అధ్యాయులు రాజకీయం. 31-1-76 లోపు అభ్యర్థిత్వం పంపగలరు. యు. టి. జానకిరావు. కరస్పాండెంట్. అప్పు కార్యాలయము, [illegible]

ఆకివీడు సమితిలో కలరా

రెండు వారాలలో 40 మంది మృతి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఆకివీడు, జనవరి 16— పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు సమితి ప్రాంతంలో కడచిన 15 రోజులలోను కలరా వ్యాధి వల్ల సుమారు 40 మంది మరణించినట్లు వెయ్యిమందికిపైగా ఈ వ్యాధి సోకి వైద్యసహాయం పొందుతున్నట్లు తెలుస్తున్నది.

తగలబోయినవారిలో ఎక్కువమంది ఇతర ప్రాంతాలనుంచి కూలి చేసుకోవడానికి వచ్చినవారు. ఆరోగ్య శాఖ పరిస్థితికి తగినట్లుగా పూర్తి వైద్య సౌకర్యాలు కల్పించినట్లు కనిపించడంలేదు.

మృతి చెందినవారు గ్రామాలవారీగా ఈవిధంగా వున్నారు. ఆకివీడు-8; పెద కాపవరం-7; గుమ్ములూరు-3; చినకాపవరం-3; అయితీపవరం-2; అప్పారావుపేట-7; చెరుకువాడ-2; ఉండి-2; చెరుకుమిల్లి-2; ఏలూరుప్పాడు-3; అప్పలపాడు-1; ఇప్పాపురం-1.

మురికివీడు ప్రాంతంవల్ల పొలాలలో దొరికే కూరలను కాల్చుకు తినడంవల్ల ఈ వ్యాధి ఇంత తీవ్రంగా వ్యాపించినట్లు ఆంధ్రజ్యోతి విలేకరి జరిపిన పరిశీలనలో వెల్లడైంది.

25 వేల జనాభాగల ఆకివీడు గ్రామానికి గత రెండు సంవత్సరాలుగా కొనిటరీ ఇన్‌స్పెక్టర్లు లేకపోవడంతో ఆకుమాయిదీక చేతాచెదారం, మురికి పేరుకు పోతున్నది.

తవుడు నుంచి ఖాద్య తైలాలు తీసే పథకం

న్యూఢిల్లీ, జనవరి 16— ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్‌లలో తవుడునుంచి ఖాద్య తైలాలు తీయడానికిగల అవకాశాలు అంతనాపేసే పథకాన్ని పునర్జీవనం చేయటంది. దీనికి శాస్త్రీయ, ఇంజనీరింగ్ పరిశోధన మండలి ఆర్థిక సహాయం చేస్తున్నది.

ప్రముఖ కన్నడ రచయిత శ్రీ బి.ఎస్. శాస్త్రి మృతి

బెంగుళూరు, జనవరి 17— ప్రముఖ కన్నడ రచయిత శ్రీ బి శివమూర్తి శాస్త్రి హృదోగం వల్ల మొన్న ఇక్కడ మరణించారు. ఈయన వయస్సు 78 సంవత్సరాలు. ఇద్దరు కుమారులు వున్నారు.

ఆర్థిక పథకం అమలులో ఇబ్బందుల నివారణకు కృషి

ప్రభుత్వానికి లోకసభలో పలువురి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 16— 20 అంశాల ఆర్థిక పథకం అమలుకోసం చక్కటి వ్యూహాలు రూపొందించడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని నేడు లోకసభలో ఎలుగెత్తి సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ విభూతి మిశ్రా అధికార తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, రాష్ట్ర జిల్లా, బ్లాక్, గ్రామస్థాయిలలో ఆర్థిక పథకం అమలు సమర్థవంతంగా లేదని అన్నారు.

టూపడ్కరణలను ఆయన ప్రస్తావిస్తూ, వాటి అమలులో ఎదురయ్యే కష్టాలను సంబంధించిన అనుభవాలు తొలగించుటకు ప్రభుత్వం పట్టిచర్యలు తీసుకున్నట్టు కన్పించడం లేదన్నారు.

ప్రతిపక్షోద్యోగులను నిర్బంధంగా రిటైర్ చేయించే పద్ధతిపట్ల కూడా శ్రీ మిశ్రా కడుపుకు వ్యక్తంచేస్తూ ఈ పథకంలో స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.

20 అంశాల ఆర్థిక పథకం అమలులో పేద రాష్ట్రాలపట్ల ఎక్కువ శ్రద్ధవహించాలని అయన సూచించారు.

ఆర్థిక పథకం పకడ్బందంగా చేయడం కోసం గోదావరి, కృష్ణా బేసిన్ వ్యవస్థాపనం జాతీయం చేయాలని శ్రీ సి. చంద్రప్పన్ (సి.పి.ఐ) సూచించారు.

ఆర్థిక పథకం, ప్రశాంతంగా అనమానతలు గుర్తించి పరిష్కరించుకోవలసిన శ్రీ డి. ఎస్. తివారి (కాం) అన్నారు. పర్యావరణంలో వున్న పేర్లను పాడైనవి పూర్తిగా పూర్తి చేయాలని కోరారు. మెదక్ జిల్లా ప్రాంతాలలో గ్రామీణ బ్యాంకులు నెలకొల్పాలన్నారు.

విజయవాడ ఆకాశవాణి కేంద్రం అభివృద్ధి

శ్రీ రజని నవలకు వీడియోలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయవాడ, జనవరి 16 — దాదాపు అయిదు సంవత్సరాలనాటు విజయవాడ ఆకాశవాణి కేంద్రంగా నెలకొల్పబడిన ఆకాశవాణి కేంద్రం ఇప్పుడు బెంగుళూరు జిల్లా అయి పెద్దపట్టు పంచదార్యంగా (సమీప కవి, గాయకుడు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావుకు నివాళి సామాన్యతం చైతన్యధారతి అధ్యాత్మాన్ని పునర్మైన వీడియోలు సభ జరిగింది.

విజయవాడ ఆకాశవాణి కేంద్రం అభివృద్ధికి, తెలుగుదేశానికి చందన కళలు, సాహిత్యం, సంగీతాలను అభివృద్ధిలోకి తీసుకువెళ్లడానికి అయిన కృషి చేశారని, సభలో ప్రసంగించిన ఎలుపుటు రచయిత లైన వక్తలు (ఎళనేసుకొన్నారు.

ఉపన్యాసకులు శ్రీ వ్యాఖ్యానంలో నడిచిన ఈ సభలో శ్రీయుతులు సత్యంశంకరమంచి, పురాణం సుబ్రహ్మణ్యశర్మ, వి. పి. సారసింహారావు, డాక్టర్ కొమ్మూరి వేణుగోపాలరావు, ఆదివిష్ణు, నిడదవోలు ఉమారాజేశ్వరరావు, కొడగిరి విశ్వనాథరావు శ్రీనివాసరసింహస్వామి ప్రసంగించారు.

శ్రీ రజనీకాంతరావు ఉచితరీతిన కృతజ్ఞతలు తెలిపారు. చైతన్యధారతి సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీ వి. వి. ఎస్. మూర్తి తొలుత స్వాగతం పలికారు. కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. ఎస్. ప్రకాశరావు వందన సమర్పణ చేశారు.

శ్రీ ఎస్. డి. తివారి యు. పి. ముఖ్యమంత్రి కాగల అవకాశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

న్యూఢిల్లీ, జనవరి 16— శ్రీ నారాయణ దత్త తివారి యు. పి. ముఖ్యమంత్రి కాగలరని తెలుస్తున్నది.

అధికారపూర్వకంగా ప్రకటన ఇంకా వెలువడలేదు కాని, అయితే కాంగ్రెస్ అధ్యక్షుడు దేవరాజ్ అర్స్ తివారి పేరు తెలుస్తున్నది.

శ్రీ తివారి ఇప్పటికే శ్రీ త్రిపాఠి, శ్రీ బహుగుణ ఉత్తరప్రదేశ్ మంత్రివర్గాలలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారు. భారత జాతీయ కాంగ్రెస్‌లో అయిన మాజీ అధ్యక్షులు.

రామగుండంలో సూపర్ థర్మల్ కేంద్రం ఏర్పాటు యోచన

న్యూఢిల్లీ, జనవరి 17— రామగుండం, సింగ్రౌలి, కోర్బా, పరాక్కా, నైవేలీలలో సూపర్ థర్మల్ కేంద్రాలను స్థాపించాలని ప్రభుత్వం సంకల్పించినట్లు ఇంధన వ్యవహారాల శాఖ కార్యదర్శి శ్రీ ఆర్. పి. సుబ్రహ్మణ్యం మొన్న ఇక్కడ వెల్లడించారు.

ఈ సూపర్‌థర్మల్ కేంద్రాలలో ఒక్కొక్కటి 200 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తిచేయగల ఐదేసి యూనిట్లు వుంటాయని అయన అన్నారు.

మారిషస్ ప్రధాని సర్ ఎస్. రాంగులాం న్యూఢిల్లీ వచ్చినప్పుడు ప్రధాని ఇందిరాగాంధి స్వాగత మిచ్చినప్పటి దృశ్యం

విశాఖ రేవు అభివృద్ధిపై బ్రిటిష్ నిపుణుల పరిశీలన

లండన్, జనవరి 17— విశాఖపట్నం రేవులో ప్రస్తుతం వున్న రవాణా సౌకర్యాలను పరిశీలించి, భవిష్యత్తులో విస్తరణకుగల అవకాశాలపై నివేదికనుసమర్పించడానికి బ్రిటిష్ నిపుణుల బృందం ఒకటి త్వరలో భారతదేశం వెళ్ళనున్నదని బ్రిటిష్ ప్రభుత్వం నిన్న వెల్లడించింది.

భారతదేశంలో నౌకా నిర్మాణ పరిశ్రమ అభివృద్ధికిగాను తగు సాంకేతిక సహాయం విషయంలో వచ్చిన అభ్యర్థనలను పురస్కరించుకొని ఈ నిపుణుల బృందాన్ని పంపడం జరుగుతున్నది.

భారతదేశపు నౌకా నిర్మాణశక్తిని పెంపొందించడానికి, వాణిజ్య నౌకాదళాన్ని పెంపొందించడానికి బ్రిటన్ తోడ్పడుతున్నది కొచ్చిన్ షిప్‌యార్డు అభివృద్ధికి తోడ్పడుతేకాక, న్యూకాసిల్‌లో నిర్మించిన మూడు భారీ వాహక నౌకలను, ఒక ఆయిల్ టాంకర్‌ను కూడా బ్రిటన్ ఇండియాకు సమకూర్చింది.

హైదరాబాదు-న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్ గమ్యస్థానం మార్పు

హైదరాబాద్, జనవరి 17— నెం. 21/22 హైదరాబాద్-న్యూఢిల్లీ. ఎక్స్‌ప్రెస్ ట్రెయిన్లు ఈనెల 26 వ తేదీ నుంచి న్యూఢిల్లీదాకా చేరకుండా హజరత్ నిజాముద్దీన్ స్టేషన్‌లోనే ఆగిపోతుంది. ఆ స్టేషన్‌నుంచి హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరుతుంది, ఈ నెల 24 న హైదరాబాద్ నుంచి బయలుదేరే నెం 21 ఎక్స్‌ప్రెస్ 26వ తేదీ వేకువజామున 4.50 గంటలకు హజరత్ నిజాముద్దీన్ స్టేషన్‌కు చేరి అక్కడనే నిలిచిపోతుంది నెం 22 ఎక్స్‌ప్రెస్ 26 వ తేదీ రాత్రి 9 గంటలకు హజరత్ నిజాముద్దీన్ స్టేషన్‌నుంచి హైదరాబాదుకు బయలుదేరుతుంది అని ఇక్కడి రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

సికిందరాబాదు స్టేషన్‌లో కొత్త ఫస్ట్‌క్లాస్ రిజర్వేషన్ కౌంటర్

సికిందరాబాదు రైల్వే స్టేషన్‌లో ఏర్పాటైన కొత్త ఫస్టుక్లాస్ రిజర్వేషన్ కౌంటర్‌ను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ కె. ఎస్. రాజన్ మొన్న ప్రారంభోత్సవం చేశారు.

కొత్తగూడెంలో రాష్ట్ర యువజన కాంగ్రెసు మహాసభలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, జనవరి 17— రాష్ట్ర యువజన కాంగ్రెసు మహాసభలు కొత్తగూడెంలో ఎప్రిల్ మూడవ వారంలో మూడు రోజులపాటు జరుగుతాయని ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షులు శ్రీ కొప్పుల వెంకటేశ్వరరావు తెలియజేశారు.

ఈ సభలలో అఖిలభారత యువజన కాంగ్రెసు కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి అంబికాసోని, పార్టీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వసంతరావు గాంధి, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, కేంద్ర గనులు, ఇంధన శాఖ మంత్రి శ్రీ కె. పి. పంత్, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రభృతులు పాల్గొనగలరని కూడా శ్రీ వెంకటేశ్వరరావు తెలియజేశారు.

హైదరాబాద్‌లో సినిమా టిక్కెట్ల బ్లాక్ మార్కెటీర్ల ముఠా అరెస్ట్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 17— సినిమా టిక్కెట్లు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్న ముగ్గురు సభ్యుల ముఠాను ఇటీవలనగర పోలీసులు అరెస్టు చేసినట్లు కమిషనర్ శ్రీ కె. ఎస్. శ్రీనివాసన్ తెలియజేశారు.

ఆయన పత్రికలవారితో మాట్లాడుతూ ఈ ముఠా ఒక పెద్దసినిమాహాల్ బుకింగ్ క్లర్క్‌తోను, పదిమంది ఏజంట్లతోను కుమ్మక్కుఅయి అధికధరకుపెద్ద టిక్కెట్ల బ్లాక్ వ్యాపారం పెద్దఎత్తున జరుపుతున్నట్లు చెప్పారు.

పోలీసులు బుకింగ్ క్లర్క్‌ను, ఏజంటును కూడా అరెస్టుచేసి ఈనెల 14, 15 తేదీలలో 400 టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నారు.

ఈ ముఠానుంచి 500 రూపాయలుకూడా స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అరెస్టయిన వారందరినీ ప్రాసిక్యూట్ చేయగా, వారికి జరిమానా విధించినట్లు శ్రీ శ్రీనివాసన్ చెప్పారు.

మీసాక్రింద వనస్పతి ఫ్యాక్టరీ ఉద్యోగి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 17— వనస్పతి తయారుచేసే ఒక పెద్దకంపెనీకి చెందిన ఉన్నతోద్యోగి ఒకరిని నగర పోలీసులు ఈ నెల 14వ తేదీన మీసా చట్టంక్రింద అరెస్టు చేశారు.

ఆ వనస్పతి ఫ్యాక్టరీ 60 లక్షలరూపాయల మేరకు విద్యుచ్ఛక్తిని అక్రమంగా వినియోగించిన కారణంగా ఈ అరెస్టు జరిగినట్లు పోలీసు కమిషనరు శ్రీ కె. ఎం. శ్రీనివాసరావు పత్రికలవారికితెలియజేశారు.

అర్జెంటీనాకు విదేశాంగ మంత్రి నియామకం

బ్యూనస్ ఐర్స్, జనవరి 17— అర్జెంటీనా విదేశాంగ మంత్రిగా రేల్ క్విజానోను నియమించుతున్నట్లు ప్రెసిడెంట్ ఇసాబెల్ పెరాన్ ప్రకటించారు.

అంగోలాలో జోక్యంపై ఖండన

("పాపాజీ తరువాయి)

కోసం 14 సంవత్సరాలుగా పోరాడుతున్న పన్నిధి పోరాటంలో మనం వ్యక్తిగతంగా పాల్గొనవలసిన సమయం వచ్చింది.''

అంగోలాలో ఎం. పి. ఎల్. ఎ. ప్రభుత్వాన్ని గుర్తించటాన్ని ప్రస్తావిస్తూ, "మన ఉభయదేశాలు విభిన్న విధానాలను అవలంబించడం అరుదు అలాంటి సందర్భాలలో కూడా, మన వైఖరిని భారతదేశం చెబుతూ వస్తుందా అన్న ప్రశ్న కూడా టాంజానియాలోను ఎన్నడూ తట్టలేదు" అని ఆయన అన్నారు.

లెబనాన్ అంతర్యుద్ధంలో విమానదళం తొలిసారి జోక్యం

బీరూట్, జనవరి 17— బీరూట్‌నగరంలో భీషణ పోరాటం ప్రజ్వరిల్లింది. లెబనాన్ అంతర్యుద్ధంలో పాలస్తీనా ప్రజలు, గెరిల్లాలు వీరికిరాగా పోరాడారు. విమానాశ్రయాన్ని అత్యాధునికంగా మూసివేశారు.

బీరూట్‌కు దక్షిణంగావున్న జాతీయ రహదారిపైనగల వాలసీనా మున్సిపాలిటీ పరిధులపై బ్రిటన్‌లో తయారయిన హాకర్ హంటర్ విమానాలు బాంబు వేసినాయి.

వైమానికదళం దాడులు జరపడంతో సాయుధ దళాలు మొట్టమొదటిసారిగా పోరాటంలో ప్రవేశించినట్లయింది. ఇందుకు ప్రధానమంత్రి రషీద్ కరామి నిరసన చెప్పారు. కరామి మహమ్మదీయుడు.

దాడి జరపవలసినదిగా ఆదేశాలు చేసిన ప్రెసిడెంటు సులేమాన్ ఫ్రాంజియాతో చర్చలు జరిపారు. లెబనాన్ ప్రెసిడెంటు క్రైస్తవ మతస్థుడు.

మొన్న జరిగిన పోరాటంలో మొత్తం 116మంది మరణించారని. 200 మంది గాయపడ్డారని. ఇప్పటివరకు మొత్తం కొన్నివేలమంది మరణించినట్లు పోలీసులు వర్గాలు పేర్కొన్నాయి.

శ్రీకాళహస్తిలో నేత చికిత్సా శిబిరం: మంత్రి సందర్శన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాళహస్తి, జనవరి 17— రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం శాఖ మంత్రి శ్రీమతి పంచలక్ష్మీదేవి ఇటీవల ఇక్కడికి రాగా ఆమెకు అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీ పి.ఆర్. మాధవరావు, స్థానిక ప్రముఖులు మహిళా మండలి సభ్యులు మరి స్వాగతం చెప్పారు.

తరువాత మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి నేత చికిత్సా శిబిరాన్ని సందర్శించారు.

అనంతరం ప్రియదర్శిని మహిళా మండలి ఆధ్వర్యాన ప్రసన్న పరమేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో జరిగిన సభలో రాష్ట్ర మంత్రి శ్రీమతి లక్ష్మీదేవికి మహిళా మండలి అధ్యక్షురాలు సన్మాన పత్రం సమర్పించారు.

సభకు శ్రీ పి. ఆర్. మాధవరావు అధ్యక్షత వహించారు. మంత్రికి శ్రీకాళహస్తి జిల్లాలో మహిళా సంఘం తరపున స్వాగత సన్మానపత్రం సమర్పించారు.

మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి తనకు మహిళా మండలి సమర్పించిన పత్రానికి ఉచిత రీతిని సమాధానం చెప్పారు. శ్రీమతి జి. రమాదేవి వందన సమర్పణ చేశారు.

తిరుపతి దేవునికి లక్షన్నర కానుక

తిరుపతి, జనవరి 16— గుప్తు తెలియని భక్తుడొకరు నిన్న సంక్రాంతి రోజున ఇక్కడి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం హుండీలో వంద రూపాయల నోట్ల కట్టలు వేశారు.

వీటి మొత్తం సుమారు లక్ష 40వేల రూపాయలు.

పన్నుల వసూలు యంత్రాంగంపని విధానం: అక్కౌంట్స్ కమిటీ విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 17 — ప్రభుత్వ పన్నుల వసూళ్ళ యంత్రాంగం పని విధానాన్ని పార్లమెంటు పబ్లిక్ అకౌంట్సు కమిటీ తీవ్రంగా సమర్పించింది.

శ్రీ హెచ్.ఎన్.ముఖర్జీ నాయకత్వాన వున్న అకమిటీ తన 186వ నివేదికను నిన్న లోకసభకు సమర్పించింది.

అధికారులు తీవ్రంగా జరిపిన సోదాలు దాడులు. అందువల్ల వెల్లడైన గుప్త ధనాన్నిబట్టి ఆ శాఖలోని ఉద్యోగులు తమ మామూలు విధులను సక్రమంగానూ సమర్థంగానూ నిర్వహించినట్లయితే పన్ను చెల్లించవలసి ఎక్కువగా వసూలు చేసే వారని, సకాలంలో ఎక్కువపన్ను వసూలు అయ్యేదని తెలుస్తున్నదని కమిటీ అభిప్రాయం వెలిబుచ్చింది.

1964 నుంచి 1974 మధ్య పది సంవత్సరాల కాలంలో సంబంధించి కమిటీ గతంలో చేసిన సిఫారసులను ప్రభుత్వం అమలుకు సంబంధించిన రికార్డుల సమీక్షలో కమిటీ ఈ అభిప్రాయాలను వెలిబుచ్చింది.

తరచుగా ప్రభుత్వం ఆమోదించిన సిఫారసులను అమలు జరపడంగానీ, అమలు జరిపినా ఆలస్యంగా అమలు జరపటంగాని జరుగుతున్నదని ఆ నివేదికలో పేర్కొన్నారు.

కమిటీ దృష్టికి ప్రధానంగా ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన ఈ పనుల్లో పట్టాయి.

పన్నులు అంచనాలకు, వాస్తవానికి మధ్య తేడాలు.

అధికం అంచనా వేయడంవల్ల తప్పులు.

మొత్తం ఆదాయాన్ని అంచనావేయడంవల్ల అంచనాపేసేటప్పుడు తప్పులు చేయటం.

కంపెనీలపై అదనపు పన్నులు విధించడంలో పొరపాట్లు.

ఈ అన్నివిషయాలనుసంబంధించి ప్రభుత్వము హామీలు ఇచ్చినప్పటికీ, అందులో దేనినీ అమలు జరపలేదని ఆ నివేదికలో తెలియజేశారు.

కమిటీ సిఫారసులపై చర్యలు తీసుకొనడానికి తగిన యంత్రాంగం రూపొందించ వలసిన అవసరం గురించి ఆ నివేదికలో నొక్కి చెప్పారు.

పన్నుల బకాయిలు

పన్నుల బకాయిలు పెరుగుదల అరికట్టే సమస్యకు సంబంధించి పన్నుల బకాయిల పెరుగుదల తగ్గింపుకు 1969 లోనే కమిటీ వ్యాయబద్ధమైన చర్యలు చేపట్టవలసినప్పటికీ ప్రభుత్వం 1975 మాత్రమే అనుసరించిన కర్తవ్యం. కలిగిన కలలో తెలియజేశారు. భవిష్యత్తు అయిదు లక్షలకు పైగా అదాయం వచ్చే కేసులకు సంబంధించి ఇన్‌కమ్ టాక్సు ఆఫీసర్ల స్థానే అంచనాల ప్రత్యేకంగా ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంట్ కమిషనర్లను చేయించడం వాంఛనీయమని కమిటీ సిఫారసు చేసింది.

ఆరువేల సిమెంటు బస్తాలు స్వాధీనం

బొంబాయి, జనవరి 17 — దక్షిణ బొంబాయి లో పిమ్ జగన్ వద్ద ఒక గిడ్డంగిపై స్థానదారి లాల అధికారులు గత 14వ తేదీన దాడిచేసి 1.2 లక్షల రూపాయల విలువగల 6000కు పైగా సిమెంటుబస్తాలు స్వాధీనం చేసుకున్నారు సిమెంటు కర్రీ చేస్తున్నారన్న అభియోగంపై సిమెంటు సప్లయి చేసే ఆ సంస్థ పేరు అరెస్టు అరెస్టు చేశారు.

అక్రమంగా సప్లయి చేసిన సిమెంటుతో తాము కట్టిన భవనాలు కూలి పోయినట్లు బిల్డింగ్ కంట్రాక్టరుఒకరు చేసిన ఫిర్యాదు పై పోలీసులు ఈ దాడి జరిపారు.

ట్రక్కు బోల్తాపడి 100 మందికి పైగా యాత్రికులకు గాయాలు

ఇందోర్, జనవరి 16— లోయలో ఆగ్రా రహదారిపై తలలో ట్రక్కు బోల్తాపడగా దాదాపు [illegible] ఎక్కుతున్న 100 మందికి పైగా యాత్రికులు గాయపడ్డారు. గాయపడినవారిలో [illegible] మందిని ఇక్కడి ఆసుపత్రిలో చేర్చారు.



నడియాడ్‌లో కాల్పులు

అల్లర్ల అణచివేతకై

గాంధినగర్, జనవరి 17— నడియాడ్ పట్టణంలో అల్లర్లకు దిగిన రెండు మతాలను అదుపుచేయడానికి పోలీసులు నిన్న రెండునార్లు కాల్పులు జరిపినట్లు గుజరాత్ హోం మంత్రి శ్రీ బోఘాభాయ్ వ్యాస్ వెల్లడించారు.

ఈ అల్లరిమూకలు రెండు దుకాణాలను నిప్పు పెట్టడానికి ప్రయత్నించారని, దానితో పోలీసులు తోక్యం కల్పించుకొని వారిని తరిమివేశారని శ్రీ వ్యాస్ వివరించారు.

సంక్రాంతినాడు గాలిపటాలను ఎగురవేయడంపై ప్రారంభమైన వివాదం పరిణామం అల్లర్లకు దారితీసింది. నేడు మూడవ రోజు. నడియాడ్‌లో పరిశీలనలో దాదాపు కూడా అల్లర్లు చెలరేగిన ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వ ప్రతినిధి సందర్శించి పోలీసు ఏర్పాట్లు ఎట్లా సంతృప్తికరమైనవి తెలుస్తున్నది.

లంచం తీసుకున్న వైద్యశాఖాధికారికి జైలుశిక్ష

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 1 — [illegible] రూపాయల జరిమానాను [illegible] నెల 5వ తేదీ [illegible]. చెల్లించకపోతే [illegible] శిక్షఅయిన అనుభవించాడు [illegible] వున్నది.

వెంగళరావు గ్రామవాసి శ్రీ [illegible] రామయ్యకు వైద్యం చేయడానికి [illegible] రూపాయల లంచం అయినను తీసుకున్నాడని ఆ వైద్య అధికారిపై [illegible] ఆరోపణ జరిగింది.

ఈ అభియోగాన్ని రుజువు చేయడానికి నిమ్మలన బ్యూరో దర్యాప్తు చేసింది.

తంతి, తపాలాశాఖ సిబ్బంది సమ్మెలో పాల్గొనరు

ప్రధాని ఇందిరాగాంధి స్వాగత మిచ్చినప్పటి దృశ్యం

మారిషస్ ప్రధాని సర్ ఎస్. రాంగులాం న్యూఢిల్లీ వచ్చినప్పుడు ప్రధాని ఇందిరాగాంధి స్వాగత మిచ్చినప్పటి దృశ్యం

Dr. RAI Sexologist

సుఖదాంపత్య జీవితం పొందండి!

భారత ప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్టు

డా. రాయ్ (Govt. Regd. of Hyderabad. Bombay and Bhopal)

శుక్ల నష్టము, శీఘ్రస్కలనము, సుఖవ్యాధులు (V.D) నపుంసకత్వము, హస్తప్రయోగమువలన నరములబల హీనతకు ఎలక్ట్రిక్ మెషీన్‌తోను, మందులతోను చికిత్స చేయబడును.

సంప్రదించువేళలు : ఉ॥ 8 నుండి మ॥ 1 గం॥ వరకు. సా॥ గం॥ 4-00 నుండి రాత్రి గం.9-30 వరకు.

రాయ్ మెడికల్ హాల్

గాంధీనగరం—అలంకార్ టాకీస్ ఎదుట—విజయవాడ—3. ఫోన్ : 74658

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - అటవీ శాఖ

భద్రాచలం నార్తు లాగింగు డివిజను

టేకు, మారుజాతి కలప మరియు పుల్ల వేలము నోటీసు

వేలము వేయు స్థలము	సమయము తేదీ	వేలంలోనున్నవి వివరము
ప్రభుత్వ కలప అమ్మకపు డిపో భద్రాచలం	10-1-1976 ఉ॥ 10.00 గంటలకు	(1) 300 ఘ. మీ. టేకు, మారుజాతి కలప (2) 780 ఘ. మీ. పుల్ల అడ్డగూడెం C.W.C. XII లోనిది.
—రం—	29-1-1976 ఉ॥ 10.00 గంటలకు	500 ఘ. మీటర్ల టేకు మారుజాతి కలప

పాట వివరము, వరతులు భద్రాచలం నార్తు డివిజనల్ అటవీ శాఖాధికారి, లాగింగు డివిజను కార్యాలయము నుండి ఆఫీసు పనిచేయు అన్ని వేళలయందు పొందవచ్చును.

(సం) వి. పి. వెంకటేశ్వర్లు,

డివిజనల్ అటవీ శాఖాధికారి, లాగింగు డివిజను, భద్రాచలం నార్తు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు—రహదార్లు మరియు భవనముల శాఖ

బహిరంగ వేలం ప్రకటన

మూసీ వంతెనవద్ద టోల్సు అమ్మకపు ప్రకటన 1976-77 సం.రము.

1976-77 సం.రము అనగా 1-4-76 నుండి 31-3-77 తేదీలో అంతమగు సంవత్సరానికు ఈ దిగువ పేర్కొనబడిన వంతెన వద్ద సుంకము వసూలు చేసుకొనుటకు హక్కును 1881 సం.రం ఇండియన్ టోల్సు ఆక్టు 9 వ సెక్షన్‌లో నబ్ సెక్షన్ 1 ప్రకారము ఈ దిగువ పేర్కొనబడిన పట్టికలో సూచించిన ప్రదేశమందు పేర్కొనిన ప్రకారం బహిరంగ వేలం వేయబడును. ఇందుకు సంబంధించిన [illegible] టెండర్ ఇంజనీరు, రహదార్లు-భవనముల శాఖ వద్ద నుండి [illegible] పొందవచ్చును. [illegible] 32—వ నెంబరు 111 [illegible] మరింత అడుగగలరు. [illegible] నాటకాలు జరుగు దినములలో కార్యాలయము తెరిచియుంచేటందు కే 20-1-76 నుండి వరతులు పొందవచ్చును. [illegible] దినాంతు ప్రభుత్వపు లేక పోస్టలు అడ్డర్లు మాత్రం అంగీకరించబడును. వరతులు పోస్టు ద్వారా కోరునాడు 25 × 40 సెం మీ. అడ్రసు వ్రాసిన కవరు పంపి పోస్టు స్టాంపులు అతికించి పంపవలయును. పోస్టు ద్వారా పంపినప్పుడు వరతులందిన అంచనాకు గాని, చేరకపోవుటకు గాని, డిపార్టుమెంటు బాధ్యత వహించదు.

పాటలో పాల్గొనువారు మోతుబరి సర్టిఫికెటు, ఆదాయపు పన్ను, ఛెల్లింపు పత్రికలు మరియు ధరావతు సొమ్ము ట్రెజరీ చలానాతో పాటుగా పాట జరిపించుటకు అధికారికి రాయితీ వరతులను తెచ్చుకొనవలెను. షెడ్యూలులో తెలుపబడిన వరావతు సొమ్ము ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, రహదార్లు-భవనముల శాఖ, ఒంగోలు-వారి పేర డిమాండ్ డ్రాఫ్టు రూపంలో ప్రకారం జిల్లాలోని మహాజన్ ట్రెజరీలోగాని, ఎ సబ్ ట్రెజరీలోగాని జమ కట్టవలయును.

పాటవరకబడిన పాటదారు, పాటభాయపు ఉత్తర్వు అందిన వారం రోజులలోగా పాట మొత్తము సొమ్ములో ఆరవ వంతుసొమ్ము పాట నియమములు పాటించు షరతులతో సొమ్ము చెల్లించవలయును.

2. పాటలో పాల్గొనగోరువారు గవర్నమెంటు వారువిధించిన షరతులు అన్ని తరతులకున్నూ, మరియు ప్రభుత్వముచాలు కాలానుగుణ్యంగా జారీ చేయు ఉత్తరువులకున్నూ, పాటవేయు అధికారుల నియమములకున్నూ ఇష్టులైయుండవలయును.

3. గెలుపొందిన పాటదారు షెడ్యూలులో నిర్దేశించిన విధముగా నిర్ణీత స్థలములో, నిర్ణీతమగు సుంకములు వసూలు చేసుకొనవలయును.

4. పాటలో పాల్గొనగోరువారు అమ్మకపు వివరముల పట్టిక నిర్దేశించిన అన్ని వరతులనున్నూ, అగ్రిమెంటులోని షరతులనున్నూ, జారీ చేయబడిన ఆర్డరు లకు అర్థములెరుంబడవలయును.

5. గెలుపొందిన పాటదారు తను స్వంతఖర్చులతో క్రమమైన ధరపత్రాలు తయారుచేసి పాట భాయపు ఉత్తర్వులు చేరిన వారములోపలగా రిజిస్టరు చేయించి దాఖలు చేయవలయును.

6. అన్ని హక్కులు ఈ దిగువ వంతెనకు చేసిన వారి తుదినిర్ణయమునకు లోబడి యుండవలెనే గాక అందలి షరతులు ఉల్లంఘించబడినను నిర్లక్ష్యించిన ధరావతు సొమ్ము ప్రభుత్వము పరము జమచేయబడునని గమనిక.

7. గెలుపొందిన పాటదారు పాట భాయపు ఉత్తర్వు అందిన వారము రోజులలోగా ప్రభుత్వ అకౌంటుషీ కొరకు నిర్దేశించిన మేస్త్రీలు మరియు నియమించబడిన ఇతర సిబ్బందికి నిర్ణయించిన వేతనములు అదనముగా ధరావతు చెల్లించవలయును.

8. ఒకసారి రద్దుపరచిన పాట అగ్రిమెంటు యే విధమయిన పొరపాట్లు జరగకుండా చేయుటకు దనుకువిమి తప్పు లేదాని. ఆ తరువాత గమనించబడిన మొదట ఆ పాట అగ్రిమెంటు రద్దు చేయబడి క్రొత్త అగ్రిమెంటు ప్రాయబడవలయుచుండును.

పి. డబ్ల్యు. డి. రహదార్లు - భవనముల శాఖ 1976-77 మూసీ వంతెన వద్ద టోల్సు అమ్మకపు ప్రకటన

వంతెన పేరు: ఒంగోలు - పంద్యాల రోడ్డుపై 32 వ కి. మీ. లో యున్న మూసీనదిపై వంతెన.

మోతుబరి సర్టిఫికేటు సొమ్ము : రు. 50,000/-

వేలం వేయు తేదీ : 12-2-76

వేలం వేయు స్థలము—టైము: ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము రహదార్లు-భవనముల శాఖ, ఒంగోలు ఉ॥ గం. 11-00లకు

ప్రభుత్వ ప్రారంభ పాట సొమ్ము : రు. 2 10,000.

ధరావతు సొమ్ము: రు. 20,000/-

వేలంవేయు అధికారి : ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రహదార్లు మరియు భవనముల శాఖ ఒంగోలు.

(సం) పి. ఉమామహేశ్వర్,

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.

రహదార్లు - భవనముల శాఖ, ఒంగోలు.

87/Advt/76/16-1-76

'బుణాల వసూళ్ళు వాయిదా వేయాలి'

రాష్ట్ర ప్రభుత్వానికి జడ్చర్ల సమితి విజ్ఞప్తి

జడ్చర్ల, జనవరి 17 — జడ్చర్ల పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం ఇటీవల సమితి అధ్యక్షుడు శ్రీ రఘు నందన్ రెడ్డి అధ్యక్షతలో జరిగింది.

ఈ సమావేశంలో 1976—77 బడ్జెట్ అంతరాలను, 1975-76 సవరించిన బడ్జెట్‌ను ఆమోదించారు.

లాకావరణ పరిస్థితులు సరిగా లేనందువల్ల ఋణాల వసూళ్ళను వాయిదా వేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం ఒక తీర్మానం అమోదించింది.

సమావేశానంతరం సమితి సభ్యులు, ఉద్యోగులు సమితి అధ్యక్షుడు శ్రీ రఘు నందన్ రెడ్డిని సత్కరించారు.

సభలో బి.డి.ఓ. శ్రీ జనార్దన్ ప్రసంగించారు.

లక్పెట్టిపేట సమితి సమావేశం

లక్పెట్టిపేట, జనవరి 17 — లక్పెట్టిపేట పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం సమితి అధ్యక్షుడు శ్రీ మురళీ మోహనరావు అధ్యక్షతన ఇటీవల జరిగింది. ఈ సమావేశంలో 23 లక్షల 58 వేల 521 రూపాయలు అప్పుకాగల 1976-77 బడ్జెట్ అంచనాలను, 1975-76 సవరించిన బడ్జెట్‌ను ఆమోదించారు.

1976-77 బడ్జెట్‌లో ప్రాథమిక విద్యకు 10 లక్షల 37 వేలు, వ్యవసాయ ఋణాలకు 150 వేలు కేటాయించారు.

జిల్లాలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు గురించికూడా ఈ సమావేశంలో సమీక్షించారు.

విశాఖ జిల్లాలో అదనంగా 10 వేల ఎకరాలలో వరిసాగు

విశాఖపట్నం, జనవరి 17— విశాఖపట్నంలో ప్యాకేజి కార్యక్రమం క్రింద పదివేల ఎకరాలలో వరి పయిరాలని నిర్ణయించినట్లు వ్యవసాయశాఖ ఒక ప్రకటనలో పేర్కొన్నది. రాబి సీజన్‌లో మామూలుగా వేసే పదివేల ఎకరాలు గాక అదనంగా ఈ పదివేల ఎకరాలను సాగు చేస్తారు.

అదేవిధంగా మామూలుగా వేసే 90,400 ఎకరాలకుగాక అదనంగా 11వేల ఎకరాలలో రాగి, పెద్దపంటలను వేస్తున్నారు. అదనంగా 3,700ఎకరాలలో పేడి కనగకూడ వేయాలని నిర్ణయించారు.

మామూలుగా వేసే7100 ఎకరాలలోగాక 2500 ఎకరాలలో కూరగాయలు వేస్తున్నారు.

సంద్యాలలో "మొహరం" వేడుకలు

సంద్యాల, జనవరి 17— ఇక్కడి మొహరం పండుగ వేడుకలు ఒక రోజు ముందుగానే అత్యంత వైభవంగా జరిగాయి.

మొహరం, వైకుంఠ ఏకాదశి పండుగలు ఒకే రోజున రావడం కారణంగా పట్టణంలోని హిందూముస్లింలలో స్పర్థలు, కలతలు తలెత్తకుండా పుండేటట్లు పూర్వమే వేడుకలను ఒక రోజు ముందు జరిపించారు.

మొహరం పండుగ సందర్భంలో పట్టణంలో జరిగిన ఊరేగింపులో వేలాది ముస్లిములు పాల్గొన్నారు.

సంద్యాలలో ఈ రెండు పండుగల (మొహరం, వైకుంఠ ఏకాదశి) వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి.

నల్గొండ జిల్లాలో మూడు సమితుల బడ్జెట్లు ఆమోదం

నల్గొండ, జనవరి 17—నల్గొండ పంచాయతీ సమావేశం ప్రసిడెంటు శ్రీ కె. రంగారెడ్డి అధ్యక్షతన ఇటీవల జరిగింది.

తన పదవీకాలం ముగియనున్న సందర్భంగా జరిగిన ఈ సమావేశంలో శ్రీ రంగారెడ్డి ప్రసంగిస్తూ అయిదు సంవత్సరకాలంలో తనతో సహకరించినందుకు సభ్యులకు కృతజ్ఞత తెలిపారు.

జిల్లా సర్కిల్ చైర్మన్ శ్రీ కె రంగారెడ్డి ఈ సమావేశంలో ప్రసంగిస్తూ ఎరిబిరి, గాంధీసాగరు ప్రాజెక్టులు కడదిన ఏడాదిపూర్తి అయినవని, ఈ ప్రాజెక్టులవల్ల సమీప ప్రాంతంలో రెండు వేల ఎకరాలకు నీరు సాగు అగలదని తెలియజేశారు.

అంతకుముందు సవరించిన 1975-76 సవరించిన బడ్జెట్‌ను, 1976-77 బడ్జెటు అంతరాలను ఆమోదించింది. 1976-77కు 485-వల 246 రూపాయల బడ్జెట్‌ను బి. డి. ఓ. శ్రీ టి. ఆర్. రెడ్డి ప్రతిపాదించారు. ఈ సమావేశంలో శ్రీయుతులు రామా వెంకయ్య (సమితి ఉపాధ్యక్షులు) పూర్ణయ్య, చంద్రారెడ్డి, రామారెడ్డి, ప్రభృతులు ప్రసంగించారు.

సత్రేకల్ పంచాయతీ సమితి సమావేశం

నల్గొండ జిల్లా సత్రేకల్ పంచాయతీ సమితి అధ్యక్ష సమావేశం ఇటీవల సమితి ప్రసిడెంటు శ్రీ రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది.

ఈ సమావేశంలో 1975-76 సవరించిన బడ్జెట్‌ను, 1976-77 బడ్జెట్ అంచనాలను ఆమోదించారు. 1976-77 లో 27 లక్షల 45 వేల 800 రూపాయలుగా అప్పు అంచనా వేశారు.

1976-77బడ్జెట్‌లో ఈ క్రిందివిధంగా కేటాయింపులు చేశారు: వ్యవసాయం:11 వేలు, పశుపోషణ: 11,200 త్రీవ్రక్షేమం: 8500, సాంఘిక సంక్షేమం:34 వేలు మినహాయింపు: 45 వేలు. ప్రాథమిక విద్య: 10 లక్షల 40 వేలు. కమ్యూనికేషనులు: 29 వేలు.

బి. డి. ఓ. శ్రీ ఎం. యూనాది వార్షిక బడ్జెట్ సమర్పించారు.

ఈ సమావేశంలో సమితి అధ్యక్షుడు శ్రీ దశరథరామి రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా బ్లాక్ కార్యకలాపాల అమలులో సహకరించినందుకు ఉద్యోగులకు, సమితి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ ఆర్. పద్మనాభం, శ్రీ ఆర్. సుబ్రహ్మణ్యశాస్త్రి, సభ్యులు ప్రసంగించారు.

వెలనాటి మినీడు జరిగేషను చెరువును ఎరికుపడ్డ్రకాలకు ఇదిలో చేయడానికి సమితి ఆమోదించింది.

కర్నూలు జిల్లా రైతుల మహానభలో అడ్‌హాక్ కమిటీ ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, జనవరి 17—గత 11న ఇక్కడ జరిగిన కర్నూలు జిల్లా రైతుల మహానభలో, రైతుల సమస్యలు యావత్తు దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి కృషి చేయడానికి రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి శ్రీ ఎస్. ఏ. మీరాసాహెబ్ అధ్యక్షతన జిల్లా రైతుల సంఘ అడ్‌హాక్ కమిటీని ఏర్పాటుచేశారు.

కమిటీకి ఇతర కార్యవర్గ సభ్యులను నియమించే అధికారాన్ని సమితుల కమిటీ అధ్యక్షునికి ఇచ్చారు.

రైతుల ఇబ్బందులు, సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకొనిరావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, రెవెన్యూ, వ్యవసాయశాఖల మంత్రుల వద్దకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపడానికి మహానభలో నిశ్చయించారు. అందుకు ఒక కార్యాచరణ సమితి నియమించారు.

కర్నూలు కలెక్టరుకు రైతుల విజ్ఞాపనపత్రం

కర్నూలు జిల్లా రైతుల సంఘ అధ్యక్షుడు శ్రీ ఎస్. రఘుపతిరెడ్డి నాయకత్వాన రైతు ప్రతినిధులు జిల్లా కలెక్టరు శ్రీ కె. కోదండరామ్‌ను మొన్న కలుసుకొని సమర్పించిన ఒక విజ్ఞాపన పత్రంలో ఇటీవలి వర్షాలవల్ల జిల్లాలో పంటలు దెబ్బతిన్నట్లు తెలియచేస్తూ నీస్సు రిమిషన్ మంజూరు చేయాలని తాత్కాలిక ఋణాలు, తదితర అప్పులవసూళ్లు వాయిదా వేయాలని కోరారు.

కర్నూలు కలెక్టరును కలుసుకున్న ఈ ప్రతినిధివర్గంలో సర్వశ్రీ ఎ. వెంగళ రెడ్డి, రామచంద్రారెడ్డి, వి. విజయరెడ్డి, ఎం. రామాజీ, ఎ. ఎస్. ఆర్. గుప్తా, వై. వెంకటరెడ్డి, సోమన్న, మామిడాల పాడు మదిలిటిరెడ్డి, లింగం వెంకటసుబ్బయ్య శిన్న తదితర సమితి సభ్యులు వున్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. కోదండరామ్ తనను కలుసుకొన్న రైతు ప్రతినిధులు తెలిపిన విషయాలను పావధానంగా విన్నారు.

మెదక్ జిల్లా ఎట్టన్ చెరువులో స్విచెస్ ఫ్యాక్టరీకి కేంద్రం అనుమతి

హైదరాబాద్, జనవరి 17— మెదక్ జిల్లా ఎట్టన్ చెరువులో రికరకాల స్విచ్‌లు సాలుకు 10 లక్షలు తయారుచేసే కొత్త ఫ్యాక్టరీ నెలకొల్పడానికి హైదరాబాదులోని ఎలక్ట్రో మెకానిక్ లిమిటెడ్‌కు చెందిన శ్రీ జి. రామమూర్తికి కేంద్రప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

ఈ ప్రాజెక్టులో సుమారు 880 మందికి ఉద్యోగాలు లభిస్తాయి.

నాగార్ కర్నూలులో టైల్స్ పరిశ్రమ: ముఖ్యమంత్రి శంకుస్థాపన

మహబూబ్‌నగరు, జనవరి 17— స్వయంసహాయక సంఘాల ప్రణాళికక్రింద నాగర్ కర్నూలులో ఆంధ్రప్రదేశ్ టైల్స్ పరిశ్రమకు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మొన్న శంకుస్థాపన చేశారు. ఈ ఫ్యాక్టరీకి 5,03,267 రూపాయలు ఖర్చు అవుతుంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికసహాయ సంస్థ ఈ మొత్తాన్ని మంజూరుచేసింది.

తుర్కపల్లా పరిమితిదత్తం మేరకు మిగిలిన భూమి 36 ఎకరాల భూమికి పట్టాలనుకూడా లేని పేదలకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు పంచిపెట్టారు. అంతేగాకుండా 104 ఎకరాలభూమిని 150మంది ఆయకట్టుదారులకు పంచుకోరించారు.

వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాలఆర్థిక సహాయసంస్థ క్రింద బలహీనవర్గాలవారికి 9.78 లక్షలరూపాయల మేరకు ఋణాలను ముఖ్యమంత్రి అందజేశారు.

ఆ తర్వాత 80వేలరూపాయల వ్యయంతో నాగర్ "ప్రెజాంట్" అనే మినీ సినిమాను ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు.

రాజ్యలక్ష్మి సూపర్ బజార్

అంతకుముందు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నాగర్‌కర్నూలు రాజ్యలక్ష్మీనూపరు బజారును ప్రారంభోత్సవం చేశారు. ఈ ఉత్సవానికి, మార్కెటింగు శాఖమంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె. కె రెడ్డి, శాసన సభ్యుడు శ్రీ వి. ఎస్. గౌడ్, శాసన మండలిసభ్యుడు శ్రీ నరసిరెడ్డి, రీజనల్ మేనేజరు శ్రీ ఎస్. నారాయణ, ప్రభృతులు వచ్చారు.

ఎండబట్ల గ్రామానికి రక్షిత నీటిసరఫరా పథకం

నాగర్‌కర్నూలు తాలూకా ఎండబట్ల గ్రామం రక్షితమంచినీటి సరఫరా పథకానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఇటీవల శంకుస్థాపన చేశారు.

ఈ పథకానికి 12.12 లక్షల రూపాయలఖర్చుకాగలదు. ఇందులో ప్రభుత్వం వాటా 9.5 లక్షలు విడుదల చేశారు.

ఈ సందర్భంలో షెడ్యూల్డుకులాల వారికి ఇళ్ళస్థలాలు కూడా ముఖ్యమంత్రి అందజేశారు.

మహబూబ్ నగర్‌లో కల్యాణమంటపం

పదిలక్షల రూపాయలఖర్చుతో నిర్మించనున్న కల్యాణమంటపానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మొన్న మహబూబ్‌నగర్‌లో శంకుస్థాపన చేశారు. ఈ మంటపం నిర్మాణానికి రెండులక్షల రూపాయలు విలువగల రెండు ఎకరాల 44 దశాంశాలభూమి రెండు ఎకరాల 44 దశాంశాలభూమి మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ ఉచితంగా ఇచ్చింది.

ఈ ఉత్సవానికి మార్కెటింగు మంత్రి శ్రీ మహేంద్రనాథ్ జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె. కె రెడ్డి, జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. కోటేశ్వరరావు, ప్రభృతులు హాజరైనారు.

పౌష్టికాహార రంగంలో హోమ్ సైన్స్ కాలేజి జరిపే పరిశోధనలు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

హైదరాబాద్, జనవరి 17— పౌష్టికాహార రంగంలో పరిశోధనలు జరపవలసిందిగా ఇక్కడి హోమ్ సైన్స్ కాలేజిని మూడు అంతర్జాతీయ పరిశోధన సంస్థలు కోరాయి.

పప్పు దినుసులు, చిక్కుడు జాతి కూరగాయలు, ముల్లంగివంటి దుంపలను ఎలా పద్ధతులలో వండడంవల్ల, అవి వాటిలోని పుష్టినిచ్చేపదార్థాలను కోల్పోతాయి. అలా వండడంలో అవి ఎంత పుష్టిని కోల్పోయేది కనిపెట్టే పరిశోధనలు జరపడానికి హోమ్ సైన్స్ కాలేజికి 2.4 లక్షల రూపాయలు ఇవ్వడానికి ఇంటర్నేషనల్ సైన్స్ ఫౌండేషన్ అంగీకరించింది.

ఈ పరిశోధనలు మూడు సంవత్సరాలలో పూర్తికావలసి వున్నది. చిక్కుడు జాతి కూరగాయలు ఎంతెంతగా లభిస్తున్నాయి? మానవుల శరీరంలో కార్బోహైడ్రేటు ఇనుము ఎంతగా నిలిచి వుంటాయి అనే అంశాలను తేల్చడానికి కూడా ఈ పరిశోధనల లక్ష్యం.

అధిక రాబడిని చ్చే సెనగలు, కందులు—కొత్త జాతులను కనిపెట్టే పరిశోధనలు నిరంతరం జరిపింది. అట్టి జాతులను దూపొందించవలసిందిగా హోమ్ సైన్స్ కాలేజిని ఇక్కడి ఇంటర్నేషనల్ క్రాప్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారు సమిఆరిడ్ ట్రాపిక్స్ కోరుతున్నది.

కోతులకు ముందు అనుసరించదగిన పద్ధతులను గురించి చిక్కుడు జాతి కూరగాయలను శుద్ధిచేసే పద్ధతులను గురించి, వాటి ఉపయోగం గురించి పరిశోధనలు జరిగించవలసిందిగా హోమ్ సైన్స్ కాలేజి కెనడాలోని ఇంటర్నేషనల్ రిసెర్చ్ డెవలప్‌మెంట్ సెంటరుతో మధ్య ఒప్పందంపై త్వరలో సంతకాలు జరుగనున్నాయి. ఈ ప్రాజెక్టుకు 6.4 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది.

రాష్ట్రంలోని మూడు ప్రాంతాలలోను కొన్ని గ్రామాలను హోమ్ సైన్స్ కాలేజి ఇప్పటికే ఎంచుకున్నది. సూర్యాపేట సమయంలోను, విద్యుదీపకాంతిలో గింజలు ఎండ వృథాఅవుతాయనే అంశం శేర్పాదం ఆ గ్రామాలలో జరుగనున్న పరిశీలనల లక్ష్యం.

సెనగలు, కందుల నాణ్యతను పెంపొందించే కృషి నిరంతరం కొనసాగించే సందర్భంలో వాటిలో ఏయే రకాలకు విటమిన్ ఎ ఉదాయలకు అమోదయోగ్యం అవుతాయో, మరి ఏరకాలకు బి. సి అ బి. ఎస్ ఎ. టి కి హోమ్ సైన్స్ కాలేజి తెలియచేసింది. విటమిన్ కొదవలకు బాగా అమోదయోగ్యమై, సులభంగా వండడానికివీలైన రకాలను ప్రవేశపెట్టడం ఈ పరిశోధనల లక్ష్యం.

సెడక్ పిక్కల్ స్విచెస్ ఫ్యాక్టరీకి కేంద్రప్రభుత్వం అనుమతి

ఈ ప్రాజెక్టులో సుమారు 880 మందికి ఉద్యోగాలు లభిస్తాయి

న్యూజిలెండ్‌లో భారత క్రికెట్ జట్టు తొలి విజయం

నాపీర్, (న్యూజిలెండ్) జనవరి 17— సెంట్రల్ డిస్ట్రిక్టు జట్టును వేడు అతు ఓకెట్ తేడాతో ఓడించడం ద్వారా భారత క్రికెట్ జట్టు న్యూజిలెండ్ పర్యటనలో తొలి విజయం సాధించింది.

న్యూజిలెండ్‌లో అతి బలహీనమైన ప్రొవిన్షియల్ జట్టులలో ఒకటైన సెంట్రల్ డిస్ట్రిక్టుజట్టు లేడీ. ఎనస్సల్ బౌలింగ్‌ను జట్టుకావలక 152 పరుగులకే అవుటయింది.

సెంట్రల్ డిస్ట్రిక్టు జట్టులో లాస్ట్ వికెట్ 58 పరుగులు చేశారు. ఇందులో మూడు "సిక్సర్లు".

హైదరాబాద్‌చే రెండు వికెట్లకు 104 పరుగులు

బొంబాయి, జనవరి17 — ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ క్వార్టర్ ఫైనల్స్‌లో హైదరాబాద్ జట్టు నేడు రెండవ రోజున భోజన విరామ సమయానికి రెండు వికెట్ల నష్టానికి 104 పరుగులుచేసింది.

బొంబాయి మొదటి ఇన్నింగ్సులో 222 పరుగులకు అటయింది. ఈ పోటీ నాలుగురోజులపాటు జరుగుతుంది.

కర్ణాటక జట్టుచే వికెట్ నష్టానికి 92 పరుగులు

బెంగుళూరు, జనవరి 17— ఇక్కడి జరుగుతున్న రంజీట్రోఫీ సెమీఫైనల్స్‌లో కర్ణాటక జట్టు మొదటి ఇన్నింగ్సులో నేడు భోజన విరామ సమయానికి ఒక వికెట్ నష్టానికి 92 పరుగులు చేసింది.

ఈ పోటీ మహారాష్ట్రతో జరుగుతున్నది. భోజన విరామ సమయానికి రోజర్ బిన్ని 33 పరుగులు, దేశాయ్ 10 పరుగులతో బ్యాట్ చేస్తున్నారు.

నేషనల్ అథెలెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు

పాట్నా, జనవరి 17— నేడిక్కడ ప్రారంభమైన 14వ జాతీయ అథెలెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలు సీనియర్ బాలుర సెక్షన్‌లో కొత్త రికార్డు సృష్టించాయి.

సీనియర్ బాయిస్ హైజంప్‌లో రాజస్థాన్‌కు చెందిన జగ్జీత్‌సింగ్ 1.98 మీటర్ల ఎత్తు దూకి కొత్త రికార్డు సృష్టించాడు. అతను జూనియర్ బాయిస్ డివిజన్‌కు అనర్హుడని ప్రకటించారు.

ఇదివరకే పోటీలలో మరొక విశేషం అయిన అథెలెట్స్ అనర్హులుగా ప్రకటించడం.

కృష్ణాజిల్లా టెన్నిస్ పోటీలు

మచిలీపట్నం, జనవరి 17— ఇక్కడ మునిసిపల్ స్టేడియంలో కొత్తగా వేసిన టెన్నిస్ కోర్టులో కృష్ణాజిల్లా టెన్నిస్ పోటీలు నిన్న ప్రారంభమయ్యాయి. ఆర్. టి సి కి చెందిన జగన్నాథరావు సూజీ పీఠంకు చెందిన అబ్బాస్ అలీబేగ్‌పై 8-0

వివిధ వీధి

వెండి, బంగారం ధరలు

బొంబాయి, జనవరి 17—

బంగారం స్టాండర్డ్	546-00
వెండి (.999)	1,110-00
(.916)	1,018-00

మద్రాసు, జనవరి 17—

బంగారం స్టాండర్డు పదిగ్రాములు	559-00
వెండి కిలో	1,145-00
పదిగ్రాములు	11-55

సెక్సు హాస్పటల్



మరుభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యంలేనివారు వెంటనే సంప్రతించండి!

డా. A. పూర్ణచంద్రరావు

(సెక్సు స్పెషలిస్టు) M.B.B.S. (Hyderabad)

మధ్యతరగతి హోటళ్ళు, విజయవాడ

సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స కలదు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

ఇందు మూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునదేమ- ఖమ్మం జిల్లాలో [illegible] తాలూకా అనుసరుతులలో ఈ క్రింద ఆహార పదార్థములను 1976—77 సంవత్సరమునకు అందించుటకుగాను సీలు టెండర్స్ ఇవ్వవలసిందిగా కోరబడుచున్నారు టెండర్లు 20-1-76 మంగళవారము మధ్యాహ్నము 2.00 గంటలకు లోపల చేరవలయును.

1. ప్రొటీనున్ మరియు [illegible]
2. పాలు, [illegible]
3. రొట్టె డబుల్ రోస్టెడ్, బిస్కట్లు
4. మాంసము, గ్రుడ్లు, చేపలు, కోళ్ళు
5. కూరగాయలు.
6. పండ్లు
7. టొగ్గు మరియు కస్టెలు.

టెండరు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి సమక్షంలో 20-1-76 తేదీ సాయంత్రము 4-00గంటలకు తెరవబడును.

టెండరు నిర్ణయించిన పారములో దాఖలు చేయవలసియుంటుంది. పారములను పొందుటకు తొమ్మిది రూపాయల చలానా ద్వారా జమకట్టి వైద్యదర్శించిన ఆఫీసు నుండి పొందవచ్చును.

అన్ని వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును.

(డా॥ వై. క్రిష్ణాజీరావునాయుడు)

జిల్లా వైద్య మరియుఆరోగ్యశాఖాధికారి

ఖమ్మం జిల్లా.

55/Advt/75/16-1-76

దక్షిణ మధ్య రైల్వే

(విజయవాడ — గూడూరు రైల్వే ఎలక్ట్రిఫికేషన్)

టెండరు నోటీసు నెం. RE/DEN/BZA 20

దిగువ తెలియపరచబడిన అయిటెముల పనులకొరకు విడివిడిగా సీలువేసిన టెండరు డివిజనల్ ఇంజనీర్/రైల్వే ఎలక్ట్రిఫికేషన్, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారికి 19-2-1976 తేదీ గం॥ 15-00 ల వరకు కోరబడుచున్నవి.

వ.నెం.	పనియొక్క వివరము	సుమారు విలువ	ఎర్నెస్టు మనీ
		రు.	రు.
1.	చుండూరువద్ద నాఫ్ క్వారీలు పైపు-I-5 యూనిట్లు మరియు పైపు II-2 యూనిట్లు మరియు వి.ఎ.ఫ రిపీటర్ స్టేషన్ నిర్మించుట.	60,000/-	1 500/-
2	దీపాల వద్ద నాఫ్ క్వారీలు పైపు -5 యూనిట్లు మరియు పైపు II-6 యూనిట్లు మరియు వి..ఎ రిపీటర్ స్టేషన్ నిర్మించుట.	1 20 000/-	3.000/-

దిగువ సంతకముదారుని కార్యాలయము నుండి పొందిన నిర్ణీత పారములలోవున్న టెండరు పారములు అయితే దాని, స్వయంగా అయినచో నెట్టు ఒకటికి రు. 12/- చొ॥ డివిజనల్ క్యాషియర్ (ఎ) దక్షిణ మధ్య రైల్వే/రైల్వే ఎలక్ట్రిఫికేషన్/విజయవాడ & సికింద్రాబాద్, హుస్సేన్ లేక షోలాపూరు వారికి లేదా ఈ రైల్వేకు సంబంధించిన ఏ స్టేషన్ మాస్టరుకైనను చెల్లించి అందుమీదట పొందిన రసీదు ఇచ్చి పారముల కొరకు పెట్టుకొనే దరఖాస్తులోపాటు జతపరచి పంపి టెండరు పారములు పొందవచ్చును ఈ ఆఫీసునకు నేరుగా ఎంపిన టెండర్లు పరిగణనలోకి తీసుకొనబడవు. ఇ. సొమ్ము తాలను ఇవ్వబడును. ఎర్నెస్టుమనీ 19-2-76 తేదీ గం 14.00 ల కి పు తర్వాతవారి టెండరు దిగువ సంతకముదారుని కార్యాలయమునందు 19-2-1976 తేదీ గం॥ 15-30 లకు తెరవబడును.

డివిజనల్ ఇంజనీర్

రైల్వే ఎలక్ట్రిఫికేషన్, విజయవాడ.

PUB 440/75-76

ఆదివారం అనుబంధం

తెలుగు సంస్కృతిని చాటిచెప్పే చిత్రకళా రచనలు

శ్రీ టి. ఉదయవర్లు

దాదాపు రెండున్నర సంవత్సరాల క్రితమే అమెరికనులు చదువుస్తారన్న అంధ్ర చిత్రకారుల కళా రచనలు ఈనాటికి అమెరికా దాటివస్తున్నాయి, ఈ మధ్యే రాష్ట్ర చరిత కళా అకాడమీ పోషణనుంచి వాటిని బొంబాయి మార్గంగా అమెరికాకు పంపించింది, వాటిలో ఇరవై నలుగురు ప్రముఖ చిత్రకారులు రచించిన నలభై కళాఖండాలు వున్నాయి.

కొంతకాలంక్రితం ప్రఖ్యాత చిత్రకారుడు శ్రీ కె. శేషగిరిరావు

చిత్రకారుడు—శ్రీ ఏ. పైడిరాజు

కారుడు శ్రీ ఎస్. రామారావు "ఆంధ్రజ్యోతి" ప్రతినిధితో మాట్లాడుతూ—మన కళను, కళాఖండాన్ని దేశ దేశాల్లో తొలుత శ్రీ రామారావు సంప్రదాయ రీతిలో చిత్రించిన వాటినే అమెరికా ప్రదర్శనకు ఎన్నిక చేస్తామని చెప్పారు. కాని, తీరాచూస్తే అందుకు భిన్నమైన చిత్రాలు కూడా కన్పించాయి.

కెంటకీ విశ్వవిద్యాలయంలో మొట్టమొదటినుంచి సహేతుక విమర్శకు ప్రోదికల్పించే దృష్టిలోనే చిత్రకళలో అధ్యయనం జరుగుతున్నది. అందుకు తోడుగా, వారికి చరిత్ర, సాహిత్యం, శాస్త్రవిజ్ఞానం కూడా నేర్పిస్తారు.

అంతేకాదు, ఒక విద్యార్థి వేసిన చిత్రాన్ని మిగతా వారంతా సహేతుకంగా విమర్శిస్తారు. అలా కళారంగంలో కష్టపడిన నాటినుంచి విమర్శకు తట్టుకోగలిగే శక్తి సామర్థ్యాలు కళాకారునికి అలవాటు కాకపోతే ముమ్మందు వారి చిత్రాలు ప్రజలలోకి ఎంత మాత్రం చొచ్చుకుపోలేవని వారి నమ్మకం. నిజంగా ఇది ఎంతో విశ్వాసార్థకమైన కృషి. అలాంటి కళాహృదయుల తలలూపించడం అనుకున్నంత సులభతరం ఎంత మాత్రం కాదు. అంతమాత్రాన అందులో గల సంప్రదాయ చిత్రాలు, ప్రధానంగా దానవీర శూరులో వేసిన చిత్రాలు వారి నుంచి మూటికి నూరు మార్కులు కొట్టుకు వచ్చినా ఆశ్చర్యపడినవసరం లేదు

వాటిలో శ్రీమతి బుచ్చి కృష్ణమ్మ 1926 వ సంవత్సరంలో వేసిన చిత్రం మొకటివుంది. దీనికి అజంతా చిత్రాన్ని పోలిన బ్యాగ్రౌండ్ వుంది. ప్రధానంగా మైంది. ఆ కన్నెలలోపాటు ఎల్లెప్పుడు హేతావరణాన్ని రంగులలో, రేఖలలో ఆయన ఎంతో చక్కగా చూపారు.

"తిలకం" అనే అలంకరణ చిత్రాన్ని శ్రీ ఎ. పైడిరాజు వేశారు. అందులో "స్త్రీ" కూర్చున్న తీరు అద్దంలో తిలకం దిద్దుకొనడం, ఆమె శరీర సౌష్ఠవం రమణీయంగా చూపారు. గృహ వాతావరణాన్ని కూడా ఆ చిత్రం కళాత్మకంగా ప్రతిబింబించింది.

"సరస్వతి" అనే చిత్రాన్ని శ్రీ కె. శేషగిరిరావు గీశారు. ముఖ్యంగా, గులాబి నలుపు, ఎరుపు వర్ణాల కలయికతో సరస్వతి ముఖంలో ఒకానొక తేజస్సును, శరీర సౌష్ఠవంలో మనోహరత్వాన్ని ఆయన చూపారు. నీరంలో రాయంచను అలంకరించారు.

తర్వాత శ్రీ వి. మధుసూదనరావు వేసిన "మాతృతి" చిత్రం జీడిమామిడిలా తోచే కొత్త తలలా వుంది. ఆ "మాతృతి" పెదవులు, కనుముక్కు తీరు గమ్మత్తయినవి.

శ్రీ కుమారిల స్వామి బుద్ధుని రెండు సమావేశాలను ద్యోతకంచేసే చిత్రం వేశారు, దీని బ్యాగ్రౌండ్ బాగుంది.

శ్రీ అంకాల వెంకట సుబ్బారావు "మురళీకృష్ణ" "శివతాండవం" చిత్రాలను వేశారు. గ్రామ వాతావరణం స్ఫురించే రెండు చిత్రాలను శ్రీ సి. ఎస్. ఎన్. ఎట్టాయత్ వ్రాశారు. శ్రీ మన్ మోహనదత్ రెండు దాతిర్స్ రూపొందించారు. నేటి భారతదేశాన్ని ప్రతిబింబించే రెండు చిత్రాలను శ్రీ చలసాని ప్రసాదరావు చిత్రించారు.

మిగతా చిత్రాలను రూపొందించిన వారిలో శ్రీయుతులు—వేలూరి రాధాకృష్ణ చంద్ర, బి. ఏ. రెడ్డి, పి. ఆర్. రాజు, జి.వి. సుబ్బారావు, డి. దేవరాజ్ విద్యాభూషణ్, ఎమ్. ఎస్. దాతార్, ఎమ్. ఎ. రహీం, సరేందర్‌రాయ్, ఆర్.పి.ఎస్. నాయర్‌వాల్, సరళాచంద్ర, సయ్యద్ బిన్ మహ్మద్, ఎమ్. ఆజాత్ ప్రభృతులు వున్నారు.

పోతే, ఈ కళాప్రదర్శన మన సంస్కృతిని ఎంతవరకు ప్రతిబింబించినప్పటికీ, నేడు ఒడేశాలలో మన కళాకౌశలాన్ని చాటే కళాప్రదర్శనల అవసరం ఎంతో వుందన్న అంశంతో అందరు ఏకీభవిస్తారని తలుస్తాను.

చిత్రకారుడు — శ్రీ కె. రాజయ్య

చిత్రకారుడు—శ్రీ కె. శేషగిరిరావు

చిత్రకారిణి—శ్రీమతి బుచ్చికృష్ణమ్మ

మూడు దశాబ్దాలుగా మూగవోయినా మరపురాని మధుర గాయకుడు కుందన్‌లాల్ సైగల్

రాగేశ్వరి

సైగల్ కీర్తిశేషుడై ఈ రోజుకు సరిగా ముప్పయ్యేళ్ళయింది. ఆ రోజులలో ఆతని సినిమాలు చూసి, ఆతని పాటలు విని, ఆతన్ని ఆరాధించిన నేటి నడివయస్సువారి మనస్సుల్లో ఆతని స్మృతి ఇంకా పన్నెతరగలేదు. ఇప్పటికీ ఆతడు రోజూ రేడియోలో "హలో" అని స్నేహంగా పలకరిస్తూనేవున్నాడు. ఆతని పాట వినబడుతున్నంతసేపు, ఆ తర్వాత కొనేపు ఆ తరంవారు పెదుపులో మధుర స్మృతివశులై విహరిస్తూ వుంటారు.

సైగల్ మరణంతో ఆనాడు భారతదేశపు చిత్రరంగం ఒక విలక్షణమైన, అద్భుతమైన గాయక, నటుని కోల్పోయింది. ఆ లోటును ఇప్పటివరకు భర్తీచేసుకోలేకపోయింది. సైగల్ ఒక 'ఏనామినన్', బొతిగా స్టార్ ఇమేజ్‌లేని సూపర్‌స్టార్; పాత్రనుంచి వేదుగా 'నటించడం'కాక, అప్రయత్నంగా, అతివహజంగా పాత్రలో 'జీవించడం' ఆతనికి అలవాటు. అంత సహజంగా, సుందరంగా నటించిన కథానాయకుడు బాలా అరుదు. ఆతని నటన లాగానే పాట కూడా అతి స్వాభావికంగా వుండేది. సంగీతం పట్టలేకనో, మనోవ్యధ భరించలేకనో ఆతను తన కోపం తాను పాడుకుంటున్నట్టుగా అని పించేది.

నటుడుగా, గాయకుడుగానేకాక, వ్యక్తిగా కూడా ఆతడు అసాధారణ సంస్కారవంతుడని ఆతనితో కలిసి పని చేసినవారు చెబుతారు. ఆతడు ఇతడు అను గురించి ఒక్కమాట చెడ్డగా చెప్పడం కాముచినలేదని. ఆతడు అజాత శత్రువని వారు చెబుతారు. ఆతని నటనలో, పాటలో, మాటలో, ప్రతి కదలికలో ఆ సంస్కారం కనిపిస్తుంది. ఆతడు అందగాడు కాడు. అయినా, ఆతనిలో గొప్ప ఆకర్షణ వుంది. సాధారణంగా కనిపిస్తూనే అసాధారణంగా కనిపించేవాడు. ఆతని అమాయకత్వంలో, నిరాడంబరతలోనే ఒక ఆకర్షణ వుంది. విశేషణకు అందని విశేష ప్రతిభ ఏదో ఆతనిలో వుంది.

యువతరంలో ఆకర్షణ

సైగల్ ఆకర్షణ ఆతని సమకాలిక ప్రేక్షకులను మాత్రమే పరిమితంకాలేదు. పరిణించిన ముప్పయ్యేళ్ళకి ఇప్పటికీ అతడు యువతరాన్ని ఆకర్షిస్తున్నాడు. ఆతని రికార్డులను ఇప్పటికీ గిరాకీ తగ్గలేదు. కొంత సినిమా రికార్డులలాగా ఒక్కవూపులో వేలకు వేలకొద్దీ అమ్ముడుపోయి, మూడు నెలలకే మూలపడడం కాకుండా—కరీంఖాన్, ఐడేగులాం వంటి శాస్త్రీయ సంగీత విద్వాంసుల రికార్డులలాగా—ఏడాది పొడుగునా పెడిగా ఆతని రికార్డులు అమ్ముడుపోతున్నాయి. స్టాకు చెల్లిపోతే మళ్ళీ కొత్త కాపీలు మార్కెట్లోకి వస్తున్నాయి. ఆతడు నటించిన సినిమాలు ఇటీవల కొన్ని పెద్ద నగరాలలో విడుదలై వారాలగైడు వారాలు మంచి కలెక్షన్లతో నడిచాయి. నడివయస్సు వారి కంటె యువతరం వారు ఎక్కువమంది చూసి ఆనందించారు. డెకరీ ఎవరైనా, ఇతర నటీనటు లెవరైనా కేవలం సైగల్

కుందన్‌లాల్ సైగల్

కోసం ఆ చిత్రాలను చూస్తున్నారు. బొంబాయి సినీ సంగీత దర్శకులు, గాయకులు, ఇతర అభిమానులు ఇప్పటికీ ప్రతి సంవత్సరం సైగల్ వర్ధంతి జరుపుతూ ఆతనిపట్ల తమ గౌరవాభిమానాలను ప్రకటిస్తున్నారు.

కుందన్‌లాల్ సైగల్ 1904లో పంజాబులోని జలంధరలో జన్మించాడు. ఎవరి దగ్గర పేచుకోకుండా సహజంగానే ఆతనికి సంగీతం అబ్బింది. కొంత కాలం ఢిల్లీలో రైల్వే సైమ్ కీపరుగా పని చేశాడు. తర్వాత రెమింగ్టన్ టైప్ రైటర్ల కంపెనీలో సేల్స్ ఏజెంట్‌గా పని చేశాడు. ఆ ఉద్యోగం ఎనిమిది ఉత్తర హిందూస్థానంలోని ముఖ్య నగరాలన్నీ తిరుగుతూ వుండేవాడు. ఆ నగరాలలో సంగీతాభిమానులైన మిత్రులు చిన్న చిన్న కచేరీలు ఏర్పాటుచేసి, అతనిచేత గజల్‌లు, భజన్‌లు, గీతాలు పాడిస్తూ వుండేవారు. ఆ వారి కంఠకాంతిలో ఆ విధంగా పాడుతూ వుండగా స్యూడియోవర్సు అధినేత బి. ఎన్. సర్కార్ పని. ముగ్ధుడై వెంటనే నెలకు 200 రూపాయల జీతం మీద తన చిత్రాలలో నటించడానికి తీసుకున్నాడు. ఆవిధంగా 1931 సంవత్సరాంతంలో సైగల్ తలన చిత్రరంగంలో గాయకుడు, నటుడుగా ప్రవేశించాడు.

స్యూడియోవర్సు చిత్రాలు

సైగల్ నటించిన మొదటి చిత్రం 'మొహబ్బత్ కీ అంసూ' 1932 లో విడుదలయింది. అదే సంవత్సరం ఆతని చిత్రాలు మరి మూడు.'దుఆరీ బీబీ', "జిందాలాష్", "సుబహ్ కా సితారా" విడుదలైనాయి. 1933 లో విడుదలైన "పూరన్ భగత్" చిత్రంలో సైగల్ నటుడుగా, గాయకుడుగా బాగా పేరుతెచ్చుకున్నాడు. ఆ తర్వాత "దండీదాస్", "రూప్ లేఖా", "దేవదాస్", "ప్రెసిడెంట్", "ధరీమాన్", "స్ట్రీట్ సింగర్", "దుష్మన్", "జిందగీ", "అగర్", "మైనేర్" వంటి సినిమాలలో నటించాడు. "దండీదాస్"లో ఆమె దేవితో కలిసి సైగల్ పాడిన "ప్రేమ్ నగర్ మేం" అనే పాట భారతీయ చలనచిత్ర చరిత్రలో మొదటి యుగళగీతం. భారతీయ తొలి చిత్రాలలో మొదటి నేపథ్యగాయకుడు కూడా ఆతనే 1935 లో "ధూప్‌చావ్" చిత్రంలో ఆతను నేపథ్య గానానికి ప్రారంభోత్సవంచేశాడు.

1935లో 'దేవదాస్' విడుదలైనప్పటి నుంచి మరణించే వరకు సైగల్ దేశం మొత్తంమీద అత్యధికుడుగా వెలిగాడు. 1932 నుంచి 1941 వరకు ఆతను నటించినవన్నీ స్యూడియోవర్సు చిత్రాలే. ఆ పదేళ్ళలో సుమారు పాతిక, ముప్పయి చిత్రాలలో నటించాడు. వాటిలో కొన్ని తెలుగు చిత్రాలు కూడా వున్నాయి. ఆతని పాటలతో సమానంగా జెలగారి పాటలు, రవీంద్ర గీతాలు అత్యధిక హిట్ అయినాయి. 1942 లో ఆతను కలకత్తా నుంచి బొంబాయికి మారాడు. బొంబాయి వచ్చిన అనతి కాలంలోనే ఆతను 'పర్వాన', 'ఉమ్మీద్', 'మాదరదాస్', 'జాన్ సేవా', 'పాంచ్ లాల్', 'భవరా', 'అదాలత్', 'హర్ హర్ మహాదేవ్' వంటి సుమారు 15 చిత్రాలలో నటించాడు.

సైగల్ నిష్క్రమణతో స్యూడియోవర్సు సంస్థ వైభవం క్రమంగా క్షీణించిపోయింది. ఆ సంస్థకు మూలస్తంభాలు వంటి దర్శకులు దేవకీబోస్, న్యూ దాదువాకూడా ఆ రోజులలోనే నిష్క్రమించారు. ఆ తర్వాత స్యూడియోవర్సు మోడియోలో పెద్ద అగ్నిప్రమాదానికి సంభవించి, పెక్కు చిత్రాల నెగెటివ్‌లు ఆహుతి అయిపోయాయి. వాటిలో కొన్ని సైగల్ చిత్రాలు వున్నాయి. ఆ చిత్రాలు శాశ్వతంగా కాలగర్భంలో కలిసిపోయాయి. అద్భుతమైన దండీదాస్, దేవదాస్, ప్రెసిడెంట్, స్ట్రీట్ సింగర్ వంటి మంచి చిత్రాలు ప్రస్తుతం ఇప్పటికీ అర్థిమవుతున్నాయి. స్యూడియోవర్సులో వుండగా సైగల్ చిత్రాలకు దర్శకత్వం వహించిన శ్రీ రిషి ముఖ్యులు—బాబూరావ్, నితిన్‌బోస్, దేవకీ బోస్, ఎజీ ముఖర్జీ, సంగీత దర్శకులలో ముఖ్యులు—ఆర్. సి. బోరల్, పంకజ్‌మల్లిక్, తిమిర్ బరన్. బొంబాయిలో సైగల్ చిత్రాలకు సంగీతం సమకూర్చిన వారిలో పేర్కొతగ్గవారు ప్రకాశ్, జ్ఞాన్‌దత్, నౌషాద్ ముఖ్యులు. సైగల్ పరిచయ కథానాయికలుగా కలకత్తాలో ఉమాదేవి, కానన్ దేవి, సుమిత్రాదేవి, జమున, శిశిర్ దేశాయ్, బొంబాయిలో ఖుర్షీద్, సురయ్యా నటించారు.

విడి రికార్డులు

సినిమా పాటలకాక విడిగా సైగల్ చాలా రికార్డులు ఇచ్చాడు. వాటిలో ఆతను గజల్‌లు, గీతాలు, భజనలు పాడాడు. అవన్నీ ఆరోజులలో దేశమంతటా మారుమోగాయి. ముఖ్యంగా గజల్ పాటలలో సైగల్‌కు ఒక ప్రత్యేకమైన శైలివుంది. ఆతని తర్వాత వచ్చిన వారిలో చాలామంది ఆ శైలిని అనుకరించారు కాని, సైగల్ శైలిని వారెవరు నాదీంచలేకపోయారు. సైగల్ మొట్టమొదటి రికార్డును హిందూస్థాన్ రికార్డింగ్ కంపెనీ 1932లో విడుదల చేసింది. ఆ తర్వాత ఆతని పాటలన్నీ హిందూస్థాన్ రికార్డులలోనే వచ్చాయి. సైగల్ పాటల సాహిత్యం ఎవరిదైనా, సంగీతం ఎవరిదైనా ఆవన్నీ సైగల్‌కాస్త రిలీ పాటల్లా అనిపిస్తాయి. ఏ పాట పాడినా, ఎలా పాడినా సైగల్ పాడితే చాలు ఎవరూ వినేవారు.

నటనా సహజత్వం

సైగల్ నటన గురించి ఈ మధ్య కొన్ని వ్యతిరేకతలలో వాదోపవాదాలు జరి

[మిగతా 6వ పేజీలో]

వ్యక్తి వికాసంపై పరిసరాల ప్రభావం ఎంతవరకు?

వైజ్ఞానికరంగం

